RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 250, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 15 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

## ఏపీ ప్రాజెక్టును అడ్డుకోండి.. మా వాటికి అనుమతులివ్వండి


2లో

- పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టును అడ్డుకోవాలని కేంద్రానికి తెలంగాణ విజ్ఞప్తి
- పాలమూరు-రంగారెడ్డి తొలిదశకు అనుమతులు ఇవ్వాలని కోరిన ఉత్తమ్
- ఏపీ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్న తెలంగాణ ప్రభుత్వం
- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును నిలువరించాలని కేంద్రానికి వినతి

రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు కోరిన తెలంగాణ

## అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు.. ఇద్దరి మృతి

మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు


2లో

పరీక్షల సమయంలో ఇంజినీరింగ్ భవనంలో ఘటన

నిందితుడి కోసం భారీ ఎత్తున కొనసాగుతున్న పోలీసుల గాలింపు

## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు: డీకే శివకుమార్

జనవరి 6న డీకే శివకుమార్ సీఎం అవుతారన్న ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్


2లో

సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

ఇక్బాల్ పై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్య

పార్టీలో గ్రూపులు లేవని, తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని డీకే స్పష్టీకరణః


2లో

## తెలంగాణ ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెప్పారు

- ఎమ్మెల్యే హరీశ్ రావు
- డబ్బు సంచులతో ప్రలోభ పెట్టారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణ
- ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపు చూశారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని వ్యాఖ్య

# దేశంలో ఎగుమతుల విలువల రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం

- ★గుజరాత్ ఫస్ట్.. చండీగఢ్ లాస్ట్
- ★ఎగుమతులు అదుర్స్
- ★ ఎగుమతుల విషయంలో తెలంగాణ గణనీయ వృద్ధిని సాధిస్తోంది
- ★ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా రాష్ట్ర ఎగుమతుల విలువలో పెరుగుదల
- ★ 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి ఎగుమతుల మొత్తం విలువ 14,026 మిలియన్ డాలర్లు
- ★2024 - 25లో అది 19,123 మిలియన్ డాలర్లకు చేరింది




హైదరాబాద్: ఎగుమతుల విషయంలో తెలంగాణ గణనీయ వృద్ధిని సాధిస్తోంది. ఒక్క ఏడాదిలోనే 5 వేల మిలియన్ డాలర్లకుపైగా రాష్ట్ర ఎగుమతుల విలువలో పెరుగుదల నమోదయింది. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి ఎగుమతుల మొత్తం విలువ 14,026 మిలియన్ డాలర్లు కాగా.. 2024 - 25లో అది 19,123 మిలియన్ డాలర్లకు చేరిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గణాంకాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆర్‌బీఐ శుక్రవారం విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ - 2024- 25లో గత ఎనిమిదేళ్ల (2017 - 18 నుంచి) ఎగుమతుల గణాంకాలను వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో ఎగుమతుల విలువలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణకు ఏడో స్థానం లభించింది.

మిగతా..2లో

## రూ.108 @ రూ.11,461

చిత్రంలో కనిపిస్తున్న రూ.108 నాణెం నిజమైనదే. శ్రీఉత్తరాది పీఠానికి చెందిన శ్రీసత్య ప్రమోద తీర్థ స్వామీజీ 108వ జయంతిని పురస్కరించుకొని 40 గ్రాముల వెండితో




తయారు చేసిన ఈ నాణేన్ని ఆగస్టులో కేంద్రం విడుదల చేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన నాణేల సేకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ హైదరాబాద్ టంకశాల నుంచి రూ.11,461 చెల్లించి దాన్ని కొనుగోలు చేశారు.



2లో

## రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతం: పురందేశ్వరి

- ఎన్టీఆర్ చారిత్రక పోరాటానికి స్వర రూపం.. ఘనంగా ఆడియో బుక్ విడుదల
- హాజరైన ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి
- ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనదని వెల్లడి
- సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు నిలిచిపోతుందని ఉద్ఘాటన

# అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడొద్దు

- ❖పోలవరం ఎమ్మెల్యే బాలరాజుతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- ❖జనసేన ఎమ్మెల్యేలతో భేటీల్లో తొలి సమావేశం
- ❖పోలవరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అమరావతి: 'ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో ఏ దశలోనూ రాజీ పడకూడదు. గెలిచిన ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రజలకు సంతృప్తి కలిగించేలా పని చేయాలి' అని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధితో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించాలని పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. దీనిలో భాగంగా జనసేన ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరితో ఆయన విడివిడిగా (వన్ టూ వన్) భేటీ కానున్నారు. శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో తొలి సమావేశం నిర్వహించారు. ఏడాదిన్నర కాలంలో

ఎగతా..2లో




## భక్తులకు 'ఏఐ చాట్‌బాట్' సేవలు వచ్చేస్తోంది... శ్రీవారి 'ఏఐ' సేవక్

15 రోజుల్లో అందుబాటులోకి

13 భాషల్లో సమాచారం..

క్షణాల్లో సమాధానం

తిరుపతి: వారణాసి నుంచి తిరుమల శ్రీవారి దర్శనానికి రావాలనుకున్న ఓ భక్తుడికి సేవా టికెట్లపై సందేహం వచ్చింది. కాల్ సెంటర్‌కు ఫోన్‌చేస్తే లైన్ బిజీ. పోనీ మెయిల్ పెడదామంటే సమాధానం అనుకున్న సమయానికి వస్తుందో లేదో తెలియదు. ఇంగ్లిష్, హిందీ అంతంత మాత్రమే వచ్చు.. తన మాతృభాషలో సమాచారం దొరకదు. ఇది తిరుమల వచ్చే చాలామంది భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బంది..

మిగతా..2లో

## అక్కడ ఆగమాగం.. ఇక్కడ అమోఘం

కోల్‌కతాలో మెస్సి పర్యటన గందరగోళం

హైదరాబాద్‌లో సూపర్ సక్సెస్




హైదరాబాద్: మెస్సి మెస్సి మెస్సి.. కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులందరికీ ఇదే జపం! ఈ ఆట గురించి పెద్దగా తెలియని వాళ్లు సైతం అతడి రాక కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన పరిస్థితి! కానీ దేశంలో ఫుట్‌బాల్‌ను అమితంగా ప్రేమించే నగరమైన కోల్‌కతాలో ఈ సాకర్ మాంత్రికుడి ఈవెంట్ అస్తవ్యస్తంగా మారి, తీవ్ర గందరగోళం నెలకొన్న సమయాన.. మెస్సికిది విఫల పర్యటన కాబోతోందా? తర్వాతి కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయా? అని ఎన్నో అనుమానాలు!

మిగతా..2లో


2లో

## ఏపీ రాజధాని అమరావతిలో భూమి లేని పేదలకు గుడ్ న్యూస్

- అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్ల పునరుద్ధరణ
- 4,929 మంది లబ్ధిదారులకు తిరిగి ప్రయోజనం
- నెలకు రూ.5 వేల చొప్పున సాయం అందించేందుకు నిర్ణయం
- త్వరలో దరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపట్టిన అధికారులు
- గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్న సీఆర్‌డీఏ

## మార్చి 31కల్లా నక్సలిజాన్ని అంతమొందిస్తాం

- నక్సలిజం సాధించిందేమీ లేదు!
- నక్సలిజం నల్లతాచు పడగనీడలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు
- సాయుధ వామపక్ష ఉద్యమం నిరుపయోగం
- శాంతి మాత్రమే అభివృద్ధి బాటల్ని పరుస్తుంది
- ఛత్తీస్‌గఢ్‌లో అమిత్ షా పునరుద్ఘాటన




రాయపూర్: నక్సలిజం నల్లతాచు పడగనీడ కారణంగా దేశంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోయాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకల్లా

మిగతా..2లో

# గ్రామ అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యం

**ఎల్లప్పుడూ గ్రామస్తులకు అందుబాటులో ఉంటా**

**నాయకుడికి కాదు సేవకుడిగా పని చేస్తారు**

**కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**

**ఇంటింటి ప్రచారంలో నీల వెంకటేష్**



గజ్వేల్ నియోజకవర్గం, 14 డిసెంబర్ 2025 ( నేటి శుభోదయ ) : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం బందారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీల వెంకటేష్ శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంతో ముందుకు సాగుతామని, గ్రామ సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామంలోని నిరుపేద ఆడ పిల్లలకు పెళ్లికానుకగా పుస్తె మట్టెలు, ప్రతి కుటుంబానికి జీవిత బీమా చేయడానికి కృషి చేస్తానని, ప్రతి ఇంటికి వాటర్ క్యాన్, స్కూల్ పిల్లలకు బ్యాగులు అందజేస్తానని, అలాగే నిరుపేద కుటుంబంలో ఎవరైనా మరణించిన వారి కుటుంబాలకు దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం, గ్రామానికి వైకుంఠ రథంతో పాటు శవపేటిక దాతల సహకారంతో అందజేస్తానని తెలిపారు. చెరువు కట్టపై బతుకమ్మ తల్లి విగ్రహంతో పాటు మినీ జిమ్ ఏర్పాటు చేస్తానని, గ్రామంలోని లైబ్రరీలో పుస్తకాలు సమకూరుస్తానని, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించి, మిగిలిపోయిన సిసి రోడ్లు, అవసరమైన వీధిలైట్లు, అవసరమైన మురికి కాలువల నిర్మాణం చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గయ్య, మహిపాల్ రెడ్డి, ఎల్లయ్య, దశరథ్, గ్రామస్తులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

**ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**

**గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యం**

**ఇంటింటి ప్రచారంలో అనంతుల నరేందర్**




గజ్వేల్ నియోజకవర్గం, 14 డిసెంబర్ 2025 ( నేటి శుభోదయ ): సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అనంతుల నరేందర్ ఆదివారం నాడు గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతామని, పనిచేసే తత్వం, గ్రామపై, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన తనకున్నదని, గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మిగిలిన సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణంతోపాటు గ్రామానికి మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని తెలిపారు. అలాగే గ్రామంలోని ముఖ్య సమస్యగా కోతుల బెడద ఉన్నదని దానికోసం ప్రత్యేకంగా ప్రణాలికను నిర్వహించి కోతుల బెడద లేకుండా చూస్తానని హామీ ఇస్తున్నన్నారు. దుద్దెడ గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి భాస్కర్, జక్కుల అనిల్, దోమల ఐలయ్య, ఎండి రఫియోద్దీన్, గడ్డమీద విజయ్, గడ్డమీద బాబు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**సర్పంచ్ అభ్యర్థి నీల లక్ష్మీ నర్సవ్వ**




గజ్వేల్ నియోజకవర్గం, 14 డిసెంబర్ 2025 ( నేటి శుభోదయ ): సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ధమ్మక్కపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నీల లక్ష్మీ నర్సవ్వ ఆదివారం నాడు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నీల మల్లేశం మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మా అమ్మను బలపరచడం జరిగిందని, గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని, గతంలో గ్రామ సర్పంచిగా పనిచేసిన అనుభవం తనకున్నదని, గ్రామంపై, గ్రామ సమస్యల పూర్తిగా అవగాహన ఉందని, సర్పంచిగా పనిచేసిన సమయంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, మరోసారి గ్రామ సర్పంచ్ గా అవకాశామిస్తే మిగిలిపోయిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధంపై శ్రద్ధ వహించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దామని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు, పార్టీలకతీతంగా ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**రెండవ విడత పోలింగ్ 91.21 శాతం నమోదు**

**రెండవ విడతలో 2,26,417 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం**

**కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఖమ్మం జిల్లాలోని 6 మండలాల్లో ప్రశాంతంగా



నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెండవ విడత 160 గ్రామ పంచాయతీలకు, 1379 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 91.21 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 27.78 శాతం, 11 గంటలకు 64.32 శాతం, 1 గంట వరకు




85.95 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.




రెండవ విడత పోలింగ్ నిర్వహించిన కామేపల్లి మండలంలో 87.03 శాతం, ఖమ్మం రూరల్ మండలంలో 93.76 శాతం, కూసుమంచి మండలంలో 90.92 శాతం, ముదిగొండ మండలంలో 91.52 శాతం, నేలకొండపల్లి మండలంలో 91.69 శాతం, తిరుమలాయపాలెం మండలంలో 91.57 శాతం పోలింగ్



నమోదైందని, మొత్తం 2 లక్షల 48 వేల 239 మంది ఓటర్లకు గాను 2 లక్షల 26 వేల 417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా రెండవ విడతలో 91.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా 6 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, రెవెన్యూ సిబ్బంది, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తేలని 'పంచాయతీ

**గరికపాడు ఎన్నికల అధికారి తీరుపై..**

**భిన్న స్వరాలు..**

**మాకు న్యాయం జరగలేదంటూ. ఆరోపణలు**

**చెల్లని ఓట్లు 33 ఉండగా..**

**ప్రత్యర్థికి 4 ఓట్లు మెజార్టీ అంటూ ఆర్వో ప్రకటనపై తలెత్తిన వివాదం.**

**రికౌంటింగ్ కు అవకాశం ఇవ్వకపోవడం పై విమర్శలు.**

**కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్న అభ్యర్థి శీలం నాగమణి.**



వైరా నేటి శుభోదయ : వైరా మండల పరిధిలోని గరికపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తీరుపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి... ఆ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో.. ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉన్నారు... ఒకరు శీలం నాగమణి, మరొకరు ఆర్వో ప్రస్తుతం గెలుపొందిన అభ్యర్థిగా ప్రకటించిన లక్కిరెడ్డి నాగలక్ష్మి...అయితే ఈనెల 11వ తేదీ ఎన్నికల కు సంబంధించి పోలైన ఓట్లను లెక్కింపు నిర్వహణలో... తమకు న్యాయం జరగలేదంటూ... ఎన్నికల అధికారి ఏకపక్షంగా వ్యవహరించారంటూ.. కేవలం నాలుగు ఓట్ల మెజారిటీ ఉండటం... 33 చల్లని ఓట్లల్లో 9 ఓట్లు నోటాకు.. ఉన్నప్పటికీ



రీకౌంటింగ్ చేయాలంటూ ఆర్ వో ను అభ్యర్థించినప్పటికీ... తమ అభ్యర్థనను తిరస్కరించారని... అంటూ.. ఓటమి పొందిన అభ్యర్థి శీలం నాగమణి వర్గం చేస్తున్న ఆరోపణలు ప్రస్తుతం ఆ గ్రామంతో పాటు మండలంలో హాట్ టాపిక్ గా నిలిచాయి... ఇద్దరు అభ్యర్థులు ఆ గ్రామంలో హెూరాహెూరీగా బరిలో నిలిచారు... కౌంటింగ్ కూడా నువ్వా నేనా అన్నట్లుగా సాగింది... ప్రస్తుతం గెలుపొందినట్లుగా ప్రకటించిన అభ్యర్థి లక్కిరెడ్డి నాగలక్ష్మి కి.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి.. 645 ఓట్లు... ఉండగా.. మరో అభ్యర్థి శీలం నాగమణికి 641 ఓట్లు దక్కించుకున్నట్లు.. నాలుగు ఓట్లు మెజార్టీతో.. లక్కిరెడ్డి నాగలక్ష్మి గెలుపొందినట్లు కౌంటింగ్ పూర్తి యిన అనంతరం గరికపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు... వెంటనే అభ్యర్థి శీలం నాగమణి కేవలం నాలుగు ఓట్లు తేడా ఉండటంతో... రిటర్నింగ్ అధికారిని మరొక మారు రీకౌంటింగ్ చేయాలని అభ్యర్థించారు... అయితే అధికారి రీకౌంటింగ్ కు అనుమతి ఇవ్వలేదని... ఏకపక్షంగా వ్యవహరించి.. నాలుగు ఓట్ల మెజార్టీతో లక్కిరెడ్డి నాగలక్ష్మి గెలుపొందినట్లు ప్రకటించారని.. మాకు న్యాయం జరగలేదని... 33 ఓట్లల్లో... రీకౌంటింగ్ చేస్తే మాకు విజయ అవకాశాలు ఉన్నాయని... అంటూ.. ఓటమి పొందిన అభ్యర్థి వర్గం ఆరోపిస్తున్నారు... కౌంటింగ్ కూడా ఆలస్యంగా ప్రారంభించారని... గెలుపొందిన అభ్యర్థి ప్రకటన ఆలస్యం అవుతుండటంతో.. హడావిడిగా.. కేవలం నాలుగు ఓట్లు తేడా అయినప్పటికీ ఒక్కసారి రీకౌంటింగ్ కి అవకాశం కూడా ఇవ్వకుండా... గరికపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు... ఈ విషయంపై ఆ సమయంలోనే ఎంపీడీవోకు తెలియజేసేందుకు కాల్ చేసినప్పటికీ.. ఎంపీడీవో కాల్ లిఫ్ట్ చేయలేదని... అప్పటికే.. గెలుపొందిన అభ్యర్థి పేరును ప్రకటించారని వారు ఆరోపిస్తున్నారు.. దిక్కుతోచని స్థితిలో.. 12వ తేదీ ఉదయం వెళ్లి ఎంపీడీవో ను కలిసి జరిగిన విషయాన్ని తెలియజేశామని... కానీ కౌంటింగ్ సమయంలో సమాచారం ఇస్తే... ఏమైనా అవకాశం ఉండేది కానీ.. తుది నిర్ణయం ఎన్నికల రిటర్నింగ్ అధికారి దేనని తేల్చి చెప్పినట్లు వారు తెలిపారు.. తమకు న్యాయం జరగాలంటూ జిల్లా స్థాయి అధికారులను కూడా ఓటమి పొందిన అభ్యర్థి జిల్లా స్థాయి అధికారులను.. కలిసి ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి మాకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తామని ఉన్నతాధికారైన ఆయనకు ఫిర్యాదు చేసి... మాకు న్యాయం జరగాలని కోరనున్నట్లు తెలిసింది..

### కౌంటింగ్ సమయంలోనే ఎంపీడీవోకు సమాచారం ఇచ్చాను.. గరికపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నవీన్.

గరికపాడు గ్రామ సర్పంచ్ కు సంబంధించి కౌంటింగ్ పూర్తయి.. నాలుగు ఓట్ల మెజార్టీగా లక్కీ రెడ్డి నాగలక్ష్మి గెలుపొందిన విషయం తాను ప్రకటించిన అనంతరం.. ప్రత్యర్థి తన వద్దకు వచ్చి రికౌంటింగ్ కోరగానే... ఎంపీడీవోకు వెంటనే కాల్ చేసి సమాచారం ఇచ్చానని గరికపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నవీన్ ఆంధ్రప్రభ వివరణ కోరగా పేర్కొన్నారు... తాను చిత్త శుద్ధితో.. ఎంతో నిబద్ధతతో.. కౌంటింగ్ జరిపానని.. ఓటమి పొందిన వారు ఇలా ఆరోపణ చేయటం తగదని తెలిపారు.. కాగా.. కౌంటింగ్ సమయంలో ఓటమి పొందిన అభ్యర్థి ఎంపీడీవో కు కాల్ చేయటం ఆయన లిఫ్ట్ చేయకపోవడం. 12వ తేదీ ఉదయం వారు ఎంపీడీవోని కలిసిన వెంటనే... ఆయన వారితో మాట్లాడిన మాటలు... ఆ సమయంలోనే... తెలియజేస్తే... ఏమైనా అవకాశం ఉంటుంది అనే వ్యాఖ్యలు.. ఒకసారి పరిశీలిస్తే... రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ పూర్తి అవ్వగానే ఎంపీడీవోకు ప్రత్యర్థి వర్గం రీకౌంటింగ్ కోరుతున్న విషయం తెలిపానని.. కౌంటింగ్ స్పష్టంగానే ఉందని.. అధికారి తెలపటం జరిగింది... కానీ ఆ విషయం ఏమి తెలియనట్లుగా రిటర్నింగ్ అధికారి రీకౌంటింగ్ విషయం ఆయనకు ఏమీ చెప్పనట్లుగాఎంపీడీవో వ్యవహరించిన శైలి కొంత వివాదాలకు, విమర్శలకు దారి తీస్తుండటం కొసమెరుపు...

# హెూదా కాదు..బాధ్యత..సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడు

**వచ్చే నిధులతో అన్ని వార్డులకు సమాన అభివృద్ధి.**

**అదనపు నిధుల కోసం కృషి చేయాలి.**

**సెటిల్ మెంట్ లు.. భూదందాలతో పదవికి ముప్పు తేవద్దు**

## గ్రామ అభివృద్ధికి కంకణ బద్ధుడై ఉండాలి.

వైరా నేటి శుభోదయ: సర్పంచ్ సాబ్..పేరులోనే కాదు..పదవికి సైతం ఆ పవర్ ఉంటుంది.అందుకే ఆ పదవి కోసం పోటీ పోటీ నెలకొంటుంది.ఎంతకైనా ఖర్చు చేసేందుకు సిద్ధ ప డుతుంటారు.మొన్నటి వరకు జరిగిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నిక ల్లో..బరిలో నిలిచి గెలిచినవారు సంతోషంగా ఎగిరిగంతేయగా..ఓడిన వారు నిరాశ చెందారు. కాగా గెలుపొందిన సర్పంచ్లు..ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధికి పాటు పడాల్సి ఉంటుంది.పరిపాలన.. అభివృద్ధి..ఆర్థిక నియంత్రణ..పరిశు భ్రత..పన్నుల సేకరణ..గ్రామసభ.. అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసు కునే హక్కు..స్వేచ్ఛ ఉంటాయి.ఊరి అభివృద్ధికి ఏయ్యే నిధులు ఎంతెంత వ స్తుంటాయి..? ఇంకా ఎక్కడి నుంచి రాబట్టుకోవాలి..? అనే విషయాలపై కొత్త గా ఎన్నికైన సర్పంచులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.పదవి అంటే.. హెూదా కాదు.ఒక బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుంది.సర్పంచ్ చేపట్టే విధు లు..కర్తవ్యాలపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.

### సర్పంచ్ అంటే.. గ్రామ ప్రథమ పౌరుడు :

సర్పంచ్ అంటే కేవలం ఐదేళ్లపాటు పదవిలో ఉండే వ్యక్తి కాదు..గ్రామ ప్రథమ పౌరుడు..గ్రామ భవిష్యత్తులకు బాటలు వేసే మార్గ నిర్దేశకుడు.దేశానికి ప్రథ మ పౌరుడిగా..రాష్ట్రపతి ఎలా అయితే వ్యవహరిస్తారో..అలా గ్రామానికి స ర్పంచ్ ప్రథమ పౌరుడు.గ్రామపంచాయతీ సర్పంచ్..గ్రామానికి ప్రథమ పౌరు డు.ఊరి అభిఅభివృద్దే ప్రధాన కర్తవ్యంగా..పనిచేయాల్సి ఉంటుంది.ఇందు కోసం ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవడంతోపాటు వచ్చిన నిధులతో గ్రామంలో ఉన్న అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుంది.నిధుల సమీకరణ..వచ్చే నిధులతో అవసరం..అత్యవసరం పను లు గుర్తిస్తూ పల్లెల్లో సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పనులు చేపట్టా ల్సి ఉంటుంది.ఇందుకోసం నూతన పంచాయతీరాజ్ చట్టం 2018లో ప్రత్యే కంగా పొందు పరిచారు.

### సర్పంచ్ విధులు..బాధ్యతలు..

ప్రతి నెలలో వచ్చే మొదటి సోమవారం వార్డు సభ్యులతో కలిసి పాలక వర్గం సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది.గ్రామానికి మంజూరయ్యే నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు రూపొందించు కొని వాటిని మెజార్టీ సభ్యుల అంగీకారంతో ఆమోదం తెలుపుకొని..పనులు చేయాల్సి ఉంటుంది.పథకాల అమలు..పనులు గుర్తింపు తదితరాలపై గ్రామ సభలు సైతం సర్పంచ్ అధ్యక్షతన రెండు నెలలుకోసారి నిర్వహించాలి.ప్రభు త్వ పథకాలు..గ్రామ అభివృద్ధి పనులు..ఆదాయ వ్యయాల వివరాలను ప్రజ ల ముందు ఉంచి.. పారదర్శకంగా వ్యవహరించాలి.గ్రామ సబే అసలైన ప్రజా వేదిక.వీటి తోపాటు పరిశుభ్రత పనులు..వీధిదీపాలు..విద్యుత్ లైన్లు..నీటి స రఫరా సరిగా జరుగుతుందా..లేదా చూడాల్సి ఉంటుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులందరికీ అందేలా కృషి చేయాల్సి ఉంటుంది.వ్య వసాయానికి అవసరమైన నీరు..విద్యుత్తు విత్తనాలు అందేలా చూడడం.. గ్రామంలోని చెరువులు..అడవులు వంటి సహజ వనరులను కాపాడుకోవడం కూడా సర్పంచ్ కీలక బాధ్యతలే..వీటితోపాటు గ్రామానికి చెందిన రికార్డులు చూడడంతో పాటు పంచాయతీ పరిధిలో ఏ అధికారి నుంచైనా..ఏసమాచా రాన్ని నైనా తెలుసుకునే అధికారం ఉంటుంది.వీటితో పాటు పన్నులు వసూ లు చేపట్టడం..వార్షిక ఖాతాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది.

### గ్రామానికి వచ్చే నిధులు..గ్రాంట్ లు..

గ్రామానికి ప్రధానముగా కేంద్రం నుంచి15వ ఆర్థిక సంఘం నిధులు వస్తుంటా యి.వీటికి సమానంగా ఆర్థిక సంఘం నుంచి సైతం నిధులు విడుదల చేయా ల్సి ఉంటుంది. గ్రామ జనాభా ఆధారంగా..ఒక్కొక్క వ్యక్తికి రూ.400-600 లె క్కల చొప్పున నిధులు వస్తుంటాయి.జనాభాతో పాటు గ్రామ పరిశు భ్రత..ప థకాల అమలు..స్వయం సమృద్ధి ఆధారంగా..మరింత ఎక్కువ నిధులు వి డుదల అయ్యే ఏ అవకాశం ఉంటుంది.వీటికి తోడు మహాత్మా గాంధీ జాతీ య ఉపాధి హామీ చట్టం కింద సైతం నిధులు వస్తుంటాయి.గ్రామంలో ఎంత మేరా పనులు చేపడితే వాటికి అదనంగా 40 శాతం నిధులు గ్రామాభివృద్ధికి విడుదలవుతుంటాయి.వీటితోపాటు గ్రాంట్ లు అదనం..కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నుంచి వచ్చే విధులతోపాటు జీపీలు నేరుగా పన్నుల వసూలు..నీటి పన్నుల వసూలు తోపాటు సొంత ఆదాయము సమకూరనుండి.

### సర్పంచ్ రాజీనామా..తొలగింపు.

సర్పంచ్ కు బాధ్యతలు న్నట్లయితే..విస్మరిస్తే తొలగించే అవకాశాలు సైతం పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచారు.సర్పంచ్ అవినీతి..అధికార..దు ర్వినియోగానికి పాల్పడితే జిల్లా కలెక్టర్ సర్పంచ్ ను పదవి నుంచి తొలగించ వచ్చు. గ్రామసభలు ఏడాదిలో కనీసం రెండుసార్లు నిర్వహించకున్నా..జీ పీ ఆడిట్ పూర్తి చేయకున్నా..సైతం పదవి కోల్పోతాడు.ఒకవేళ రాజీనామా చే యాల్సి వస్తే..ముందుగా గ్రామ పంచాయతీకి నోటీసు ఇవ్వాలి.

## లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### అందరికీ అందుబాటులో ఉంటా

### గ్రామ అభివృద్ధి ప్రజాసేవ లక్ష్యం -సర్పంచ్ అభ్యర్థి గోనె శ్రీనివాస్




గజ్వేల్ నియోజకవర్గం, 14 డిసెంబర్ 2025 ( నేటి శుభోదయ ): సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గోనె శ్రీనివాస్ బరిలో ఉన్నారు. ఆదివారం నాడు గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ నమస్కారాలని, అందరూ లేడి పర్స్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తనను గెలిపించాలని, సర్పంచిగా గెలిచిన వెంటనే నిస్వార్ధంగా, శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని, గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, గ్రామ పరిశుభ్రత, పచ్చదనంతో పాటు గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, అలాగే గ్రామంలోని ముఖ్య సమస్య కోతుల బెడద ఉందని, దానిని నివారించేందుకు ప్రత్యేక కృషి చేస్తానని గ్రామస్థులకు హామీ ఇస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు, పార్టీలకతీతంగా లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో మమ్మల్ని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బింగి శ్రీనివాస్, నందకుమార్, జగదీశ్వర్, వెంకటేష్, కృష్ణమూర్తి, కుమార్ గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.60 కోట్లతో అభివృద్ధి పనులు..!

### మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జూలకంటి..!



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 14 :నేటి శుభోదయ: ఎన్ఆర్జీఎస్, జిల్లా పరిషత్ నిధులు దాదాపు రూ.2 కోట్ల, 60 లక్షల వ్యయంతో మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమిపూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రెంటాల గ్రామంలో రూ.10 లక్షలతో



నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా.., రెంటచింతల, రైలుపేటలో రూ. 15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించనున్న రూ. 44 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ, వైఆర్ఎస్ స్కూల్ పక్కన బీసీ కాలనీలో మరో రూ. 15 లక్షలతో నిర్మించిన మరో రోడ్డును ప్రారంభించారు. ఆ తరువాత మిట్టగుడిపాడు



రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయగా.., జెట్టిపాలెం, మల్లవరం గ్రామాల్లో రూ.20 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన చేసి, ప్రారంభించారు. అనంతరం పశర్లపాడు గ్రామంలో రూ. 10 లక్షలు, తుమ్మకోట గ్రామంలో రూ. 15 లక్షలు, పాలువాయి గ్రామంలో రూ. 25 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. చివరగా పాలువాయి జంక్షన్ నందు జిల్లా పరిషత్ నిధులతో రూ. 60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ డ్రైన్లను ప్రారంభించి, శిలాఫలకాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తుల దుర్గారావు వైద్య ఖర్చులకు రామసేన అధ్యక్షులు 'కంబాల' పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామానికి చెందిన గుత్తుల దుర్గారావుకి షుగర్ ఎక్కువ అవ్వడంతో కాలు తీసేసారు. వైద్య ఖర్చులకోసం కుటుంబ సభ్యులు ఆర్థికంగా అనేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని రాయపాటి సత్యనారాయణ. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా.. తక్షణమే స్పందించిన ఆయన నర్సాపురం దుర్గారావు ఇంటికి వెళ్లి ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించి, పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలలో రామసేన సభ్యులు, గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసిన టీడీపీ నేతలు




మాచర్ల ఆర్ సి ఇన్చార్జి డిసెంబర్ 14 :నేటి శుభోదయ: మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డిని ఆదివారం కారంపూడి టీడీపీ నేతలు మాచర్ల లో మర్యాదపూర్వకంగా కలిశారు. దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మునుగోటి సత్యనారాయణ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి పుష్పకుచెంతో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం లో గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాటిచ్చాడంటే తప్పుడు అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు.... కర్తవ్యంతో దుర్గి, కారంపూడి రైతులకు మేలు చేసే విధంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య, మండల అధ్యక్షులు గొల్ల మండల అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ తదితరులు పాలుగోన్నారు.

# నల్లరాయిక్వారీలతో ఇబ్బందులు పడుతున్నాం

### ఓజు బంధ (గంగవరం మండలం)

### ఓజు బంధ గ్రామస్తులు

### ప్రజలకు హాని చేసే ఓజు బంద నల్ల రాయిక్వారీలను తక్షణమే మూసివేయాలి

### కుంజ శ్రీను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కూనవరం :- డిసెంబర్15: (నేటి శుభోదయం ): ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం గంగవరం మండలం ఒజుబంధ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఆదివాసి లతో ఉప సర్పంచ్ కుంజం లక్ష్మణరావు గారు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన గ్రామ ప్రజలు ఓజుబంధ



గ్రామ ప్రాంతంలో ఉన్నటువంటి నల్ల రాయి క్వారీ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విచ్చలవిడిగా బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వల్ల నివాస గృహాలు, టీవీ లు పగిలిపోతున్నాయని, బ్లాస్టింగ్ జరిగినప్పుడు క్రషర్ స్టోన్ మిల్లు వల్ల వచ్చే దుమ్ము దూళి వలన అనారోగ్యం సమస్యలు వస్తున్నాయని ఇప్పటికే మూడు క్వారీలు నిర్వహణలో ఉండగా మరొక కొత్త క్వారీ మొదలు పెడుతున్నారని దీనిపై గ్రామసభలు అందరం వ్యతిరేకించినప్పటికీ మొండిగా మైనింగ్ దారులు ముందుకు వెళ్తున్నారని కావున దీనిపై సంఘం తరఫున న్యాయం చేయాలని, నిర్వహణలో ఉన్న మూడు క్వారీలను మూసి వేయించాలని అదేవిధంగా కొత్త క్వారీ కూడా మాకొద్దంటూ ప్రజలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ మైనింగ్ నిర్వహణ కు వ్యతిరేకం కాదని అయితే ప్రజలకు హాని కలిగించే విధంగా, ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా నడుస్తున్నటువంటి క్వారీలు ఎవరి ప్రయోజనాల కోసం అని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నప్పుడు మైనింగ్లకు లీజులు ఎలా ఇస్తారని ఆయన మైన్స్ అండ్ జియాజి డిపార్ట్మెంట్ అధికారులును ప్రశ్నించారు. తప్పుడు మార్గంలో లీజులు పొంది ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా క్వారీలు నిర్వహిస్తా ఉంటే అటువంటి వారికి మైనింగ్ డిపార్ట్మెంట్ అండగా నిలుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రంపచోడవరం డివిజన్లో ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే ఇటువంటి క్వారీలు చాలా ఉన్నాయని. అయితే స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ క్వారీలు నిర్వహించబడుతున్నాయని చాలా చోట్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ కొంతమంది ప్రజలను మైనింగ్ మాఫియా అధికారులు ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి తమ వైపు లాక్కొని అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఇకనుంచి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏజెన్సీలో నిర్వహిస్తున్న మైనింగ్లపై తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజలకు పర్యావరణానికి అడవికి, జీవజాతులకు ముఖ్యంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తున్న మైనింగ్ మాఫియాలు ఏజెన్సీ నుంచి తరమి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు హాని చేసే అక్రమ మైనింగ్ లపై ప్రజలంతా ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని మైనింగ్ మాఫియా తో చేతులు కలిపి ఐక్యంగా కలిసి ఉండే ఆదివాసి ప్రజలు విడిపోవద్దని ఆదివాసులందరూ ఐక్యంగా కలిసి ఉంటేనే బలంగా పోరాటం చేయగలమని ఈ సందర్భంగా ఆయన ఆదివాసులను కోరారు. మైనింగ్ నిర్వహణదారులు సమస్యపై దరఖాస్తులు చేస్తుంటే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు ఆదివాసి సంక్షేమ పరిషత్ భయపడేది లేదని ప్రజలు కూడా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ధైర్యంగా ముందుకు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మైనింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలో విచ్చలవిడిగా అక్రమ క్వారీ లు నిర్వహణలో ఉండటానికి మైనింగ్ డిపార్ట్మెంట్ కారణమని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ప్రభుత్వాలు దీనిపై స్పందించి ప్రజలకు హాని చేసేటటువంటి ఓజుబంధ నల్ల రాయి క్వారీలపై ఉక్కు పాదం మోపకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని ఆయన హెచ్చరించారు. కార్యలను తక్షణమే మూసివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, చోడి ఏడుకొండలరావు, కంగాల అబ్బాయి దొర, గ్రామ పెద్దలు చేదం పోతురాజు, రాధాకృష్ణ దొర, సంకూరు దొర, దొరబాబు దొర, బాపనమ్మ, కాంతమ్మ, పార్వతి, ఉదయ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి అంతర్జాతీయ ప్రమాణాలు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రూ.249 మంజూరు

### రూ.90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ నిర్మాణం, రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం

### పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధుల మంజూరు

### మార్చినాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం

ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలిపారు. దీనికోసం ప్రణాళిక బద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్ట్రార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం,



మురుగునీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ద్వారా ఎస్టిపి లకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు వర్షపు నీటి వరద, మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు,మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని



అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని 10,11,14, 19,20,21,41సహా పలు వార్డులను ఆయన సందర్శించారు. ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

### వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి :

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ



దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అలమంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తిచేసి ముంపు లేకుండా చూడాలి ఖమ్మంలో ముంపు అనే ప్రశ్న తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ పథకం లో బాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్(ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు),మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించ నున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. పుట్టకోటలో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంట రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్ వీరితో పాటు కార్పొరేటర్లు ఆళ్ళ నిరోష అంజిరెడ్డి, చామకూరి వెంకటేశ్వర్లు (వెంకన్న ), ఖమ్మం నగర కాంగ్రేస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు రూ.60 వేల విలువైన అల్యూమినియం టవర్ లాడర్ విరాళం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ రోడ్‌లో ఉన్న మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్, ఫుట్‌బాల్ టర్ఫ్ కోర్టులో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు పుల్లఖండం వేంకట పురుషోత్తం- అనసూయ మెమోరియల్ ట్రస్ట్, మధిర, ఖమ్మం జిల్లా వారు రూ.60,000 విలువైన 20 అడుగుల అల్యూమినియం టవర్ లాడర్‌ను విరాళంగా, క్రీడా చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు గూడూరు కోటిరెడ్డి ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి లాడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధిలో ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు, పుల్లఖండం సత్యనారాయణ మూర్తి, చందా సీతారాములు, గూడూరు కోటిరెడ్డి, కొండూరు శివప్రసాద్, బండి నరసింహా రావు, సుధాకర్, శ్రీహరి, సత్యనారాయణ రెడ్డి, జంగా కోటిరెడ్డి లు పాల్గొని తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లఖండం సత్యనారాయణ మూర్తి ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు చెందిన 22 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ లను స్పాన్సర్ చేయనున్నట్లు ప్రకటించారు. మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్ ఇన్‌చార్జీలు కళ్యాణపు ఆదర్ష్, శ్యాంబాబు లు ఆదర్శ స్పోర్ట్స్ ఫౌండేషన్ వారు ఈ విరాళం అందించిన పుల్లఖండం వెంకట పురుషోత్తం - అనసూయ మెమోరియల్ ట్రస్ట్‌కు, క్రీడా చేయూత ఫౌండేషన్‌కు, ఇందుకు సహకరించిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదల వైద్య ఖర్చులకు రామసేన అధ్యక్షులు 'కంబాల' 35 వేలు రూపాయలు ఆర్థిక సహాయంబి

### యువకుడి మెరుగైన వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటన



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. నర్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ లివర్ ప్రాబ్లంతో బాధపడుతున్నాడు. కంబాల శ్రీనివాసరావు గతంలో యువకుడి వైద్య ఖర్చులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ప్రస్తుతం యువకుడికి ఆరోగ్యం మరింత క్షీణించింది కుటుంబ సభ్యులు వైద్య సేవలకు ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు రాయపాటి సత్యనారాయణ, పోసిరామ్, యువత కంబాల శ్రీనివాసరావుకి తెలపగా స్పందించిన ఆయన యువకుడి ఇంటికి వెళ్లి అతనిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.



తక్షణమే సహాయంగా పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మెరుగైన వైద్య సేవలు కోసం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అలాగే గ్రామానికి చెందిన గుత్తుల దుర్గారావు షుగర్



ఎక్కువ అవ్వడంతో కాలు తీసేసారు. అతనిని కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చెప్పాడ శ్రీనివాసరావు అనే యువకుడికి బస్సు ప్రమాదంలో కాలు తీవ్రంగా దెబ్బతింది. నడవలేని స్థితిలో మంచానికే పరిమితం అయ్యాడు. అ యువకుడిని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా గుత్తుల పాపారావు అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. వారి కుటుంబాన్ని కంబాల శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళి పరామర్శించి, 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, పెద్దలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా బాండీ బీచ్‌లో కాల్పుల కలకలం
### పర్యాటకులపై ముసుగు ధరించిన దుండగుల దాడి




ఆస్ట్రేలియా, నేటి శుభోదయ ::: ఆస్ట్రేలియాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బాండీ బీచ్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆదివారం అక్కడ జరిగిన కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. ముసుగు ధరించిన దుండగులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని తుపాకులతో విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో పదిమందికిపైగా పర్యాటకులు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బీచ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్యాటకులు ఉండటంతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. కాల్పులు జరుగుతున్న సమయంలో ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. దుండగులను అదుపులోకి తీసుకునే క్రమంలో పోలీసులు ఎదురుకాల్పులు జరపగా ఒక దుండగుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో దుండగుడిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని పోలీసులు పూర్తిగా కార్డన్ చేసి, భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ దాడికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. ఇది ఉగ్రదాడియా? లేక ఇతర కారణాలున్నాయా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన ఆస్ట్రేలియాలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించగా, బాండీ బీచ్ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచారు. ఈ కాల్పుల ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి
### అభివృద్ధి చేసి చూపిస్తాం.
### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.



ఏన్కూర్, నేటి శుభోదయం:: మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏన్కూర్ మండలంలోని బద్రు తండా,మేడిపల్లి, రేపల్లెవాడ, లింగన్నపేట, కేసు పల్లి, గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా రేపల్లెవాడ సభలో వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రేపల్లెవాడ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని 120 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీర్ సురేష్ ను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాల తో పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించిందని దానిలో



భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంట్ బిల్లు, రైతులకు బోనస్, పేదలకు సన్న బియ్యం ని అందిస్తుందని అదేవిధంగా మరెన్నో పథకాలను పేదలకు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రేపల్లె వాడలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునే అవకాశం మీ చేతిలో ఉందని , ఈ గ్రామ అభివృద్ధి ని చేసి చూపిస్తాం స్పష్టం చేశారు. అజ్మీర్ సురేష్ ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రేపల్లెవాడ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నుంచి పది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా 10 కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, సామిల్, నిమ్మల నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యం నింపిన ప్రిజన్ మినిస్ట్రీ జూబిలీ వేడుకలు
### హాజరైన తెలుగు రాష్ట్రాల ఉమ్మడి చైర్మెన్ డాక్టర్ సగిలి ప్రకాష్






ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఆర్.సి.యం మేత్రాసనం లో రెండు రోజులపాటు తెలంగాణ రాష్ట్ర ప్రిజన్ మినిస్ట్రీ జూబీలీ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ ప్రిజన్ మినిస్ట్రీ జూబీలీ వేడుకలను



రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి చైర్మన్, ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఖమ్మం, నల్గొండ, వరంగల్, ఆసిఫాబాద్ , ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ప్రిజన్ మినిస్ట్రీ మేత్రాసనం బాధ్యులు హాజరయ్యారు. ఈ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి చైర్మన్, బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ కారాగారంలో మగ్గుతున్న ఎంతోమంది జీవితాలలో వెలుగులు చూడాలని, త్వరలో వారికి విడుదల కలగాలని, వెలుపల ఉన్న వారి కుటుంబాలను పరిశీలించి వారిని కూడా తగిన రీతిగా ఆదుకుంటామని, అటువంటి వారికోసం అందరం నిరీక్షణ జీవితం కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిజన్ మినిస్ట్రీ ఖమ్మం కోఆర్డినేటర్ ఫాదర్ గోరంట్ల చార్లెస్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఫాదర్ థామస్, హైదరాబాద్ కోఆర్డినేటర్ జోన్నెస్ రెడ్డి, వివిధ మేత్రాసన ఇన్చార్జులు , ఫాదర్స్, సిస్టర్స్, వివిధ మేత్రాసనాలకు సంబంధించిన ఎంతోమంది వాలంటీర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైలు నుండి విడుదలైన పిచ్చయ్యను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సన్మానించి వారిని కొత్త జీవితంలో జీవించాలని ఆకాంక్షించారు.

## నిజామాబాద్ లో ప్రశాంతంగా ప్రారంభమైన
# రెండవ విడత పోలింగ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 14 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది.ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం



నుండే ఓటర్లు బారులు తీరారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మోపాల్,ముల్లంగి, ధర్మారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం మోపాల్,మాక్లూర్,గుండారం తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.

# నందిపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### సర్పంచ్ అభ్యర్థి
### ఎర్రం సిలిండర్ లింగం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 14 నేటి శుభోదయ: నందిపేట గ్రామాన్ని మహారాష్ట్రలోని హివారే బజార్ తరహాలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థి ఎర్రం సిలిండర్ లింగం ముందుకు సాగుతున్నారు.గ్రామాభివృద్ధిపై దూరదృష్టితో ఆలోచించే నాయకుడిగా ఆయన ప్రజల మద్దతు సంపాదిస్తున్నారు.ఎన్నికల్లో విజయం సాధించి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే,ప్రస్తుతం ఉన్న సదుపాయాలకు మరింత బలం చేకూర్చేలా కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని అన్ని మౌలిక వసతులతో నిర్మిస్తామని ఆయన ప్రకటించారు.చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచే విధంగా ఈ భవనాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను సొంత భవనాలుగా మార్చి,మహిళలు, చిన్నారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.మహిళా,శిశు సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.దుబ్బా ప్రాంతంలో నిరుపయోగంగా మారిన పాత పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధిపై స్పష్టమైన అవగాహన కోసం సుమారు 500 కిలోమీటర్లు ప్రయాణించి హివారే బజార్ గ్రామాన్ని సందర్శించి,అక్కడి సర్పంచ్‌ను కలసి అభివృద్ధి నమూనాలను




అధ్యయనం చేసిన అభ్యర్థిగా ఎర్రం సిలిండర్ లింగం ప్రత్యేకతగా నిలుస్తున్నారు.నీటి సంరక్షణ, వ్యవసాయం, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని సంపన్నంగా మార్చిన విధానాలను నందిపేటలో అమలు చేయాలన్నది ఆయన ప్రణాళికగా తెలిపారు.యవ్వనం వయస్సుతో సంబంధం లేదని,ఆలోచనల్లోనూ పనితీరులోనూ ఉండాలని అభిప్రాయపడే ఆయన,యువత వలే వేగమైన ఆలోచనలు,స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

#### డిజిటల్ ప్రచారం - డోర్ టు డోర్ క్యాంపెయిన్‌తో దూసుకుపోతున్న సిలిండర్ లింగం

నందిపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో డిజిటల్ ప్రచారంతో పాటు డోర్ టు డోర్ క్యాంపెయిన్‌ను సమాంతరంగా కొనసాగిస్తూ ఎర్రం సిలిండర్ లింగం గెలుపు దిశగా వేగంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం.వినూత్నంగా వీడియో రీల్స్ రూపొందిస్తూ గ్రామాభివృద్ధిపై తన ఆలోచనలు,ప్రణాళికలను ప్రజలకు చేరువ చేస్తున్నారని స్థానిక వర్గాలు తెలిపాయి.ఈ డిజిటల్ ప్రచారానికి యువతతో పాటు మహిళలు కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.అదే సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి హామీలు ఇస్తూ డోర్ టు డోర్ ప్రచారం కొనసాగిస్తున్నారు.ఈ విధానం ద్వారా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు పెరుగుతోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ప్రచారంలో ముందంజలో ఉన్న నేపథ్యంలో గ్రామంలో అనుకూల వాతావరణం నెలకొన్నదని,ఇక మిగిలింది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించడమే అన్న చర్చ వినిపిస్తోంది.

# ఘనంగా గురుమూర్తి జన్మదిన వేడుకలు....

### మెగా వైద్య శిబిరంలో 1000మంది హాజరు..
### 142 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ..
### 153 మంది రక్తదాన దాతలు
### 50 మందికి కంటి ఆపరేషన్ కి గుర్తింపు

నేటి శుభోదయ ప్రతినిధి పామర్రు: పామర్రు నియోజకవర్గ తోట్లవల్లూరు మండలం తోటవల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్



నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ - డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ మరియు రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి , స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా వారి సంయుక్త ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వైద్య సేవా విభాగాలను రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. సభాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు,సంపాదకులు అయిన తటుకూరి రమణ వహించారు.ఈ వైద్య శిబిరంలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాజీ యమ్ ఎల్ సి బాబు రాజేంద్ర ప్రసాద్, స్థానిక మండల పార్టీ నాయకులు వీ రపనేని శివరామ్ , పారిశ్రామిక వేత్త నూకల సాంబశివరావు ముఖ్యులు గా హాజరయ్యారు.ఈ రక్తదాన శిబిరంలో 153 మంది ప్రాణ దాతలు రక్త దానం చేశారు.142 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 50 మందికి కంటి ఆపరేషన్ అవసరత గుర్తించారు.వైద్య శిబిరంలో కామినేని ఆసుపత్రి, డా శ్రీకాంత్ దయాబెటీస్ వారు మరియు చర్మ వ్యాధుల చికిత్స, నరాల



సమస్యలకు సంబంధిత ఆసుపత్రి బృందం 16 విభాగాల్లో వైద్య సేవలు అందించారు.1000మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యల పై వైద్య సేవలు అందుకున్నారు. అధికార పార్టీ నేతలు అయిన కొనకళ్ళ బుల్లయ్య పలువురు కీలక నేతలు గురుమూర్తి ని శా ల్వాలతో సత్కరించారు. వైద్య శిబిరంలో తోట్లవల్లూరు జెడ్ పీ పాఠశాల యన్ సి సి విద్యార్థులు వాలంటరీ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర రావు, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్



గౌడ్, శొంఠి శివరామ్ ప్రసాద్ , రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధు సూధన రావు, అగ్రికుల కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపి చంద్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, ప్రతిభ సివిల్స్ అకాడమీ చైర్మన్ జంపన సుధాకర్ , బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్ , ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్



కుమార్ , పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ కుమారుడు వెంకట్ రామ్ , జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, మాజీ మంత్రి వడ్డీ శోభనాద్రీశ్వరరావు మనవడు సాయి శోభన్ వల్లూరు కిరణ్, పెద్దఎత్తున అభిమానులు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల క్రికెట్ విజేత గుంతకల్ రైల్వే ఇంజనీర్స్ జట్టు

### రైల్వే ఇంజనీర్స్ సూపర్ విక్టరీ
### హెూరాహెూరీ పోరులో రైల్వే ఇంజనీర్స్ 8 పరుగులతో విజయం
### మ్యాన్ అఫ్ ద మ్యాచ్ రమేష్
### బెస్ట్ బౌలర్ అశోక్,
### బెస్ట్ బ్యాటర్ నాగరాజు



అనంతపురం, నేటి శుభోదయ ::: ఉద్యోగులకు క్రికెట్ పోటీలు ప్రత్యేకంగా నిర్వహించడం జిల్లాలో ఒక మంచి వాతావరణం తీసుకురావడానికి ఉద్యోగుల ఐక్యతకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుంతకల్ రైల్వే డిఎస్టి ఈగోపికృష్ణ యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 20 జట్లు ఉద్యోగులు టోర్నమెంట్లో పాల్గొనడం ఆడడం అంటే ఉద్యోగులకు ఆటవిడుపుగా ఉపయోగపడుతుందని గోపికృష్ణ యాదవ్ అన్నారు. అనంతపురం జిల్లా వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానం నందు ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్



ముగింపు సభ బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెట్రల్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన గోపి కృష్ణ యాదవ్, డి ఎస్ టి ఈ బి వెంకటేశ్వర్లు, ఏ డి ఎస్ టి ఈ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్, వెటర్న్ క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్, సిసిఎస్ సిఐ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామ లింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి ఐక్యతకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఇది ప్రతి ఏడాది ఇదే విధంగా నిర్వహించి ఉద్యోగులు అందరూ ఒక వేదిక మీదకు రావడానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. సభ అనంతరం విజేతలకు విన్నర్స్ జట్టుకు గుంతకల్ రైల్వేస్ ఇంజనీరింగ్ జట్టుకు మచ్చా రామలింగారెడ్డి ట్రోఫీ అందజేశారు. రన్నర్స్ జట్టు పోలీస్ అనంతపురం పోలీస్ జట్టుకు గుంతకల్ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన గోపికృష్ణ యాదవ్ బహుమతులు అందజేశారు. ఇతర బహుమతులు యుగంధర్ గుంతకల్ రైల్వే కు చెందిన వెంకటేశ్వర్లు ప్రత్యేక బహుమతులను అందజేయడం జరిగింది. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ 2025 విజేతగా రైల్వే ఇంజనీర్ జట్టు నిలిచింది. హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ అనంతపురం పోలీసు లపై 8 పరుగులతో సూపర్ విక్టరీని నమోదు చేసింది. ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లు ఆదివారం అనంత క్రీడా మైదానంలో రైల్వే ఇంజనీర్స్, అనంతపురం పోలీస్ మధ్య జరిగిన మ్యాచ్ లో రైల్వే ఇంజనీర్స్ జట్టు 8 పరుగులతో అనంతపురం పోలీసుల పై విజయం సాధించి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నీ విజేతగా నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రైల్వే ఇంజనీర్స్ 20 ఓవర్లలో 179/7 పరుగులు సాధించారు రైల్వే ఇంజనీర్స్ ఓపెనర్ ఓపెనర్లు తేజ (54) నాగరాజు (43) చక్కటి సుభారాంబాన్ని అందించారు. రమేష్ (34), శివ (25), పరుగులు సాధించారు. అనంతపురం పోలీస్ బౌలర్లు షఫీ 3 వికెట్లు, వర్ధన్ ప్రభు చెరో ఒక్కొక వికెట్ పడగొట్టారు. అనంతపురం పోలీసు జట్టు జట్టు 19.3 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌట్ అయింది అనంతపురం పోలీస్ బ్యాటర్లు వర్ధన్ (77) ప్రభు (42) చివరి దాకా పోరాడిన పోలీస్ జట్టు విజయం సాధించలేకపోయింది రైల్వే ఇంజనీర్స్ బౌలర్లు శ్రీధర్ 2, అశోక్ 2, రమేష్ 2 శివ 2 వికెట్లు తీసుకున్నారు. ఫాదర్ ఫెర్రర్ క్రికెట్ టోర్నీ ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా రమేష్, బెస్ట్ బౌలర్ గా అశోక్, బెస్ట్ బ్యాటర్ గా నాగరాజు నిలిచారు.

## ఉపాధ్యాయుడు సమాజాన్ని తీర్చిదిద్దే శిల్పి

### మాజీ ఐ.. పి. ఎస్. అధికారి జే. డి. లక్ష్మీనారాయణ





విజయవాడ, డిసెంబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఉపాధ్యాయుడు సమాజాన్ని తీర్చిదిద్దే శిల్పి అని , నిరంతరం అధ్యయనం చేస్తూ ఏఐ యుగంలో పిల్లలకు విలువలు బోధించడం కత్తిమీద సాము గా ఉపాధ్యాయుని పాత్ర మారిందని మాజీ పోలీస్ అధికారి జే. డి. లక్ష్మీనారాయణ అన్నారు. కె. ఎల్. యూనివర్సిటీ లో రెండు రోజులపాటు సంఘం కన్వీనర్ గుంతా లక్ష్మణ్ జి ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంగ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏఐ చేయలేనిది గురువు చేయాలని వివరించారు. నేషనలిస్ట్ హబ్ ఛానల్ అధినేత సాయికృష్ణ జియో పాలిటిక్స్ లో భారత్ పాత్ర గురించి మాట్లాడారు. కన్వీనర్ గుండా లక్షణ్ వికశిత్ భారత్ లో విజన్ 2047 గురించి వివరించారు. అఖిల భారత సైక్షిక్ మహాసంఘ్ ఇంటర్మీడియట్ వింగ్ అధ్యక్షుడు శరత్ చంద్ర శేఖర్, కార్యదర్శి నర్సయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు డాక్టర్ పామర్తి లీలావతి జాతీయ విద్యావిధానం - 2020 గురించి ప్రసంగించారు. యూనిళర్శిటీ విభాగానికి అధ్యక్షుడు వై. వి. రామిరెడ్డి డిజిటల్ యుగంలో గురువు యొక్క బాధ్యత గురుతరంగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ అనిత, శరత్ చంద్ర, వాణి, డాక్టర్ లావణ్య, డాక్టర్ లత తదితరులు రాష్ట్ర నలుమూలల నుండి హాజరయ్యారు

## వాహన తనిఖీలు

### ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు

- సీఐ వెంకటేశ్వర్లు



ఎన్టీఆర్ జిల్లా..... జగ్గయ్యపేట, డిసెంబర్ 14 (బేతు రంగా - నేటి శుభోదయ ): జగ్గయ్యపేట పట్టణ పరిధిలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా పత్రాలు (రికార్డులు) లేకుండా నడుపుతున్న 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు... అలాగే హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన 20 మంది వాహనదారులపై జరిమానాలు విధించడమైనది. శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న లౌడ్ / మోడిఫైడ్ సైలెన్సర్లు కలిగిన 5 వాహనాల సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడమైనది. మైనర్లు వాహనాలు నడిపిన సందర్భాలలో, సంబంధిత తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించడమైనది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించడమైనది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, రహదారులపై భద్రతను కాపాడేందుకు సహకరించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.



## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బబ్బురి రాందాస్ గౌడ్, బబ్బురి రాములు గౌడ్

### బబ్బురి రాందాస్ గౌడ్ పదివేల రూపాయలు.

### బబ్బురి రాములు గౌడ్, నిత్యవసర సరుకులు



నేటి నేటి శుభోదయ/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి : ప్రమాదవశాత్తు సిలిండర్ పెలి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి చేబర్తి గ్రామస్తులు తోచినంత సహాయం చేసి అండగా నిలిచారు. మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన దేశమైన మల్లయ్య పూరి గుడిసెలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం రోజున నివాసం చేస్తున్న గుడిసెలో సిలిండర్ పేలి, నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రి, కట్టు బట్టలతో సహా పూర్తిగా దగ్ధమైంది. తన పరిస్థితిని చూసిన గ్రామస్తులు వెంటనే స్పందించి తమకు తోచినంతగా సహాయం చేసి దేశమైన మల్లయ్య కుటుంబానికి అండగా నిలిచారు. దీనిలో ప్రత్యేకంగా అదే గ్రామానికి చెందిన మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ వెంటనే స్పందించి పదివేల రూపాయల నగదును, మరియు మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, ఒక నెలకు సరిపోయేంత నిత్యవసర సరుకుల బాధిత కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. వారితోపాటు, గ్రామ సర్పంచ్ ర్యకం యాదగిరి, ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, వార్డ్ మెంబర్, పోయిల లావణ్య,ఆంజనేయులు, దేశమైన నర్సింలు, తోట ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## చేబర్తి సర్పంచ్ ర్యకం యాదగిరి ని సన్మానించిన

### అంగడి కృష్ణాపూర్ మాజీ సర్పంచ్.

### దుద్దెడ రాములు గౌడ్



నేటి శుభోదయ/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన ర్యకం యాదగిరిను ఆదివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దుద్దెడ రాములు గౌడ్, నూతన ఉపసర్పంచ్ మాట్లాడుతూ. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆక్షించారు. వారితో పాటు.నూతన ఉపసర్పంచ్ రాపోలు సుదర్శన్ గౌడ్, కనకయ్య, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, జాలని బాలసయ్య, గుర్రాల సురేష్, దేశమైన యాదగిరి, లింగని నర్సింలు, తదితరులు ఉన్నారు.

## వినాయకనగర్ డివిజన్‌కు రూ.357.9 లక్షల అభివృద్ధి పనులు

- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



నేరెడ్ మెట్, డిసెంబర్ 14:నేటి శుభోదయ/ : వినాయకనగర్ డివిజన్‌లో అభివృద్ధి పనుల కోసం రూ.357.9 లక్షల పరిపాలనా అనుమతులు, బడ్జెట్ కేటాయింపులు సాధించామని జిహెచ్ఎంసి కార్పొరేటర్ సైనం రాజ్యలక్ష్మి తెలిపారు. టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సాయి నగర్‌లో రాచకొండ కమిషనరేట్ పక్కన వినాయకనగర్ యూపీహెచ్‌సీ నిర్మాణానికి రెవెన్యూ శాఖ ద్వారా 500 చదరపు గజాల స్థలం కేటాయించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.143 లక్షలతో 1o1 భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న యూపీహెచ్‌సీకి త్వరలో సొంత భవనం అందుబాటులోకి రానుందని చెప్పారు. వినాయకనగర్ ఎస్సీ బస్తీలో కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణానికి ఎంపీ ఈటల రాజేందర్ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్పొరేటర్లకు కేటాయించిన రూ.2 కోట్ల అభివృద్ధి నిధుల ప్రతిపాదనలు జోనల్ కార్యాలయానికి పంపినట్లు వివరించారు.ఇప్పటికే రూ.47 లక్షలతో చంద్రగిరి కాలనీలో డీఏవీ పబ్లిక్ స్కూల్ వైపు రోడ్డు, రూ.23 లక్షలతో వినాయకనగర్ రోడ్డు నెం.10, 11 పనులు పూర్తయ్యాయని చెప్పారు. రూ.130 లక్షల దీన్‌దయాల్‌నగర్ స్టార్మ్ వాటర్ పైప్‌లైన్, రూ.200 లక్షల రేణుకానగర్ బాక్స్ డ్రెయిన్, రూ.20 లక్షల జేకే కాలనీ ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సూర్యనగర్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌ను ఎస్ఎన్‌డీపీ కింద చేర్చేందుకు జిహెచ్ఎంసి కమిషనర్ నుంచి అనుమతి పొందినట్లు, దీనికి సంబంధించిన సర్వే కొనసాగుతోందని కార్పొరేటర్ సైనం రాజ్యలక్ష్మి వెల్లడించారు.

# అభివృద్ధికి అడ్డుపడితే నాలుక కోస్తాం..!

### అరాచకం వద్దు.., అభివృద్దే ముద్దు..!

### ఫ్యాక్షన్ ఆలోచన వస్తే.., చిప్పకూడే గతి..!

### రాష్ట్ర వికాసమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 14 :నేటి శుభోదయ: మాచర్ల నియోజకవర్గంలో వేల కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డుపడితే ఎవరినీ ఉపేక్షించమని, విష ప్రచారంతో కారుకూతలు కూస్తే నాలుక కోస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పాలువాయి జంక్షన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అరాచకాల వద్దు.., అభివృద్దే ముద్దు అంటూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగిస్తున్న జైత్ర యాత్రపై వైసిపి విష ప్రచారం చేస్తుందని, మండిపడ్డారు. అభివృద్ధి నినాదంతో 2024 ఎన్నికల్లో ఘన విజయం కట్టబెట్టిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేడు కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని వివరించారు. పల్లె నుంచి పట్టణం వరకు విధంసమైన రోడ్లన్నీటిని నేడు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, ఆధునికరిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంతో పాటు కార్మిక, కర్షక, ఉద్యోగ, యువత సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ అడుగులు వేస్తుందని వెల్లడించారు. మరో ఏడాదిలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను అందజేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 150 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదినరలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని, ఇప్పటికే రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. జాతీయ, అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు ఏపీకి క్యూ కట్టడం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీసుకొస్తున్న నూతన పారిశ్రామీక విధాలను నిదర్శనమన్నారు. వేధింపులు, సాధింపులు లేని స్నేహ భావ వాతావరణంలో కూటమి ప్రభుత్వం అన్ని సంస్థలతో ఎంవోయూలు కుదిరించుకుంటుందని ఆయన చెప్పారు. యువత ఉద్యోగా, ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగిస్తున్న పాలనను చూసి, వైసిపి కంటగింపుగా ఉండి విష ప్రచారం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు.

**ఫ్యాక్షన్ ఆలోచన వస్తే.., చిప్పకూడే గతి..!**

పల్నాడు జిల్లా వ్యాప్తంగా వైసిపి చేస్తున్న కుట్రలు, కుతంత్రాలన్నీంటిని ప్రభుత్వం గమనిస్తూనే ఉందని.., ఫ్యాక్షన్ ఆలోచన చేస్తే ఎవరికైనా జైలు గతి పట్టించి, చిప్పకూడు తినిపిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెల్లో అలజలు సృష్టించే ప్రయత్నం జరుగుతుందని, అటువంటి ప్రయత్నాలు మానుకోకపోతే చట్ట ప్రకారం శిక్షించి, జైలుకు పంపుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు అంటే ప్రగతికి కేరాఫ్ గా నిలవాలే కానీ ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకోకూడదని సీఎం చంద్రబాబు సూచనలు మేరకు కట్టుబడి ఏడాదినర పాలనలో అభివృద్దే లక్ష్యంగా పని చేశామని బ్రహ్మారెడ్డి చెప్పుకొచ్చారు. ఆనాడు మీకున్న అధికారమే నేడు మాకు ఉందని.., మేం తలుచుకుంటే ఏదైనా చేసే సత్తా ఉందనీ.., కానీ మా నాయకుడు చంద్రబాబు శాంతి మంత్రమే మాకు శిరోధార్యమని జూలకంటి పునరుద్ఘాటించారు.

# నిజామాబాద్ లో రెండవ విడత పోలింగ్ ప్రశాంతం

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్,అబ్జర్వర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 14 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది.ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు.ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 20.49 శాతం పోలింగ్ నమోదయ్యింది.11 గంటల సమయానికి 49.13 శాతం ఓటింగ్ జరిగిందని అధికారులు



ప్రకటించారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మోపాల్ మండల కేంద్రంతో పాటు డిచ్పల్లి మండలం ముల్లంగి,ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును,పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ లు,మెడికల్ క్యాంపు,ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా?అని తనిఖీ చేశారు. వృద్ధులను తరలించేందుకు వీల్ చైర్లు వినియోగిస్తున్నారా, లేదా అని గమనించారు.కలెక్టర్ పర్యవేక్షణలో నిజామాబాద్ డివిజన్ లోని ధర్పల్లి,డిచ్పల్లి,ఇందల్వాయి,మాక్లూర్,మోపాల్, నిజామాబాద్, సిరికొండ, ఆర్మూర్ డివిజన్ లోని జక్రాన్పల్లి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు సజావుగా ఎన్నికలు జరిగాయి.రెండవ విడతలో మొత్తం196 సర్పంచ్ స్థానాలకు గాను నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యే నాటికే 38 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని,మిగతా158 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా మొత్తం వార్డు స్థానాలు1760 ఉండగా,5 వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని,674 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని,1081



వార్డు స్థానాలకు పోలింగ్ జరిగిందని,1476 పోలింగ్ కేంద్రాల పరిధిలోనూ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఆదివారం సెలవు దినం కావడంతో ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు.చలి తీవ్రత వల్ల మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్,అనంతరం వేగం పుంజుకుంది.ఉదయం11 గంటల సమయానికి 49.13 శాతం ఓటింగ్ నమోదయ్యింది.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలలో అవగాహనను పెంపొందించడం, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను ఇంటింటికి తిరిగి ముందస్తుగానే



పంపిణీ చేయడం,పోలింగ్ కేంద్రాలలో బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు సహకరించడం వల్ల పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది.పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని,ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ అన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని,వెబ్ క్యాస్టింగ్ జరిపించామని,మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు.కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ తీరును,స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు.



మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా,నిర్ణీత సమయంలోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు.అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి



కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు.కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.కాగా,ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు.మోపాల్,మాక్లూర్,గుండారం,డిచ్ పల్లి మండలం ఘన్ పూర్,ఇందల్వాయి మండలం గన్నారం,ధర్పల్లి,సిరికొండ తదితర చోట్ల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలించారు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో తుది పోలింగ్ 76.71 శాతంగా నమోదయిందని అధికారులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన

### నూతన సర్పంచ్ ర్యకం యాదగిరి.



నేటి శుభోదయ/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి : ప్రమాదవశాత్తు సిలిండర్ పెలి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి చేబర్తి గ్రామస్తులు తోచినంత సహాయం చేసి అండగా నిలిచారు. మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన దేశమైన మల్లయ్య పూరి గుడిసెలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం రోజున నివాసం చేస్తున్న గుడిసెలో సిలిండర్ పేలి, నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రి, కట్టు బట్టలతో సహా పూర్తిగా దగ్ధమైంది. తన పరిస్థితిని చూసిన గ్రామ సర్పంచ్ ర్యకం యాదగిరి బ్యాంకెట్లు బాధిత కుటుంబానికి అందజేశారు. వారితోపాటు. ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, వార్డ్ మెంబర్స్, పలే శేఖర్, చమ్మని నర్సింలు, బబ్బురి రాములు గౌడ్, జాలని బాల్ నరసయ్య,దేశమైన నర్సింలు, తోట ఆంజనేయులు, బబ్బురి విజయ్ గౌడ్, ర్యకం కనకయ్య, వడ్ల రమేష్,తదితరులు ఉన్నారు.

## మన ఆరోగ్యమే కుటుంబం,సమాజం యొక్క ఆరోగ్యం

### ఆరోగ్య భారతీ రాష్ట్ర అధ్యక్షులు పి.శ్రీనివాసరావు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): మనం ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా గ్రామం,రాష్ట్రం మరియు దేశం మొత్తం కూడా ఆరోగ్యంగా ఉంటుంది అనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పనిచేయుచున్నటువంటి సంస్థ ఆరోగ్య భారతి. ఈ ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కస్తూరిబా పాఠశాల నందు తొమ్మిదవ మరియు 10వ తరగతి విద్యార్థినులకు ప్రథమ చికిత్స,హెల్దీ లైఫ్ స్టైల్(ఆరోగ్య జీవన విధానం) మరియు కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు చేయవలసిన అత్యవసర చికిత్స సిపిఆర్ లపై శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. తర్వాత 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వివిధ గ్రామాల నుండి వచ్చిన 30 మంది అభ్యర్థులకు ప్రథమ చికిత్స,గృహ వైద్యం,హెల్దీ లైఫ్ స్టైల్ మరియు %జా=% లపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యభారతి,ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు,ఆరోగ్య భారతీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నారాయణ, పాల్గొని అభ్యర్థులకు పై విషయాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సేవాభారతి వైద్యులు పి.బి గంగాధర్ ప్రసాద్ కూడా పాల్గొన్నారు.



## టీచర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, మహాజనసభ



ఎన్టీఆర్ జిల్లా , జగ్గయ్యపేట, డిసెంబర్ 14( బేతురంగా - నేటి శుభోదయ) జగ్గయ్యపేటలోని... టీచర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన ది.జగ్గయ్యపేట - వత్సవాయి మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ స్కూల్స్ ఎంప్లాయిస్ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మహాజన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా కె డి సి సి బ్యాంకు చైర్మన్ మరియు మాజీ మంత్రివర్యులు నెట్టెం శ్రీ రఘురాం మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎం కృష్ణయ్య మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకున్న సభ్యులందరూ సకాలంలో లోను వాయిదాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ సొసైటీలో లోన్ తీసుకున్న సభ్యులందరూ వ్యక్తిగత ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలని అనుకోని ప్రమాదాలు జరిగిన సమయంలో అది ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కె డి సి సి బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకొన్న సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుటకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సభ్యులందరూ రికరింగ్ డిపాజిట్ ఖాతాలు తెరవడం ద్వారా పొదుపు అలవాట్లను పాటించాలని కోరడం జరిగింది. కృష్ణా జిల్లాలో ఉన్న టీచర్స్ సొసైటీలలో జగ్గయ్యపేట సొసైటీ పనితీరు బాగుందని మెచ్చుకోవటం జరిగింది. ఈ సభలో టీచర్స్ కో-ఆపరేటివ్ సోసైటీ నుండి లోన్ కొరకు దరఖాస్తు చేస్తున్న 13 మంది సభ్యులకు కలిపి మంజూరైన 1,02,75,000 రూపాయల చెక్కును శ్రీ నెట్టెం రఘురాం గారు మరియు శ్రీ శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య గారి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు అందించడం జరిగింది. అనంతరం సొసైటీ సంఘ సభ్యులకు డివిడెంట్ ను పంచిపెట్టడం జరిగింది.



## సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పెంజర్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రోళ్ల జగన్






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 14: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామా సర్పంచ్ గా ఎర్రోళ్ల జగన్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం షాద్ నగర్ లో ఎమ్మెల్యే నివాసంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్న ను ,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గెలుపే లక్ష్యం కాదు గ్రామంలో ఎలాంటి సమస్యలు దృష్టికి వచ్చిన మీరు పరిష్కరించాలి మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారం సురేష్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పరిశ్రమలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి





మాచర్ల : ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్14బీ నేటి శుభోదయ: పరిశ్రమలు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు కంటున్న బంగారు కుటుంబాల కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం కేసీపీ సిమెంట్స్ ఆధ్వర్యంలో స్థానిక కేసీపీ ఆడిటోరియంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కార్యక్రమాల్లో భాగంగా 45 మంది శిక్షణ పొందిన మహిళలకు దాదాపు రూ. 6 లక్షల విలువ చేసే కుట్టు మిషన్లను ఉచితంగా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జీఎం వెంకటరమణ, హెచ్ ఆర్ మేనేజర్ ఉదయ్ కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వికారాబాద్ జిల్లా - మర్పల్లి మండలంలో

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఓటు హక్కు వినియోగం



నేటి శుభోదయ వికారాబాద్ 14డిసెంబర్ : రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, ఈరోజు జరిగిన పోలింగ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారు మర్పల్లి మండల కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పవిత్రమైన హక్కు. ప్రతి ఒక్కరూ తలచుకొని తప్పక ఓటు వేయాలి. నూతన నాయకత్వం గ్రామ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాలి" అని తెలిపారు. ఓటు వేయడం అనంతరం స్థానికులతో సాదరంగా సంభాషించిన గడ్డం ప్రసాద్ కుమార్ గారు, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు కృషి చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు.

## ఖమ్మం జిల్లాలో సన్నగిల్లుతున్న కాంగ్రెస్

## ఖమ్మం జిల్లాలో అధికార పార్టీ కి పలువురు రాజీనామా

### గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నేతలు భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్

### సాదరంగా స్వాగతించిన ఎంపీ వద్దిరాజు



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గండిపడింది. నియోజకవర్గంలో కీలకమైన టేకులపల్లి మండలంలో గట్టి పట్టున్న నేతలు భూక్య దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ లు కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం గులాబీ గూటికి చేరారు. ఈ ఇరువురు నేతలను ఎంపీ రవిచంద్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఫోన్లో మాట్లాడించారు. ఆయన సూచన మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఈ ఇద్దరు కీలకమైన నేతలను పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్ జెండాను మోసిన తన కుటుంబానికి సర్పంచ్ సీటు ఇవ్వమని ప్రాధేయపడ్డా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సీటు ఇవ్వకుండా మోసం చేశారనే మనో వేదనతో ఆ పార్టీని వీడి, బీఆర్ఎస్ లో చేరడానికి సిద్ధపడ్డ దళ్ సింగ్ నాయక్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈయనతో పాటు మరో కీలకమైన నేత, టేకులపల్లి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ కూడా కాంగ్రెస్ ను వీడి తిరిగి బిఆర్ఎస్ లో కొనసాగడానికి సిద్ధపడ్డారు. అదే విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన పునరాహ్వానం పలికారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర టేకులపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. వీరితోపాటు చుక్కాలబోడు తండా, ఎక్సైజ్ దాసు తండా లో ఏకగ్రీవంగా ఎన్నికైన 11 మంది గ్రామ వార్డు మెంబర్లు, సిపిఐ ఎంఎల్ పార్టీకి చెందిన మాజీ దళ కమాండర్ పూనెం నర్సయ్య లు కూడా ఎంపీ రవిచంద్ర సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, టేకులపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, నాయకులు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## మోపాల్,డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని

## రెండవ విడుత ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు

## ఏర్పాట్లు,పోలింగ్ సరళిని పరిశీలించిన పోలీస్ కమీషనర్



ఆదివారం రెండవ విడత ఎన్నికలలో భాగంగా మోపాల్,డిచ్ పల్లి మండలల కేంద్రంలోని కంజర,కులాస్పూర్,ఘన్పూర్,ధర్మారం (బి) గ్రామాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రలను సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు,భద్రతా చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,సిబ్బంది అధికారులు అప్రాతంగా ఉండాలని సూచించడం జరిగింది.ప్రజలు శాంతి యూత వాతావరణంలో తమ ఓటు హక్కును సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకటరెడ్డి, సీఐచందర్ రాథోడ్,ఎస్సైలు మహేష్,ఆరిఫ్,సుమలత,ఆర్వో అధికారులు శ్రీనివాస్,షేక్ మస్జీద్,రాజ నరసయ్య,మధుసూదన్,అధికారులు గలరు.



## నర్సప్పగూడ గ్రామ ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్యను, వార్డు సభ్యులను

### ఘన సన్మానించిన మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 14 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య, వార్డు సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం నర్సప్పగూడ గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ గోవిందు కవిత కన్నప్ప సహకారంతో నిర్వహించబడింది. గ్రామాభివృద్ధికి కలిసి పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొగిలిగిద్ద,వెల్జర్ల,బైర్కాన్ పల్లి

## వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద,వార్డు సభ్యులు ఉమా మహేష్,బర్మాలి రమేష్,వెల్జర్ల గ్రామ వార్డు సభ్యులు అంగోత్ రవి,రమేష్ పాత్లవత్ వెంకటయ్య,ఆచారి,దొడ్డి లక్ష్మీ రవీందర్,కేశంపేట మండలం బైర్కాన్ పల్లి గ్రామ నుండి ప్రకాష్ నూతనంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మరియు మాజీ వెల్జర్ల ఎంపిటిసి లావణ్య అశోక్ రెడ్డి మాజీ కో ఆప్షన్ మెంబెర్ సట్లపల్లి శ్రీనివాస్,మాజీ డిప్యూటీ సర్పంచ్ కావలి నరసింహులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్,కావలి జంగయ్య,అనుమరి రాజు,పి రాము నాయక్,మహేష్, అభిబ్, షేక్ దస్తగిరి,తుప్పరి యాదయ్య,బీఆర్ఎస్ నాయకులు అల్లాడ సురేష్,అంజి,శివ తదితరులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ - వైద్య కళాశాలలో వైద్య కళాశాల మరియు ఐఎస్ సీసీఎం ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు "స్వాస్" అవగాహన శిక్షణ కార్యక్రమం




(నేటి శుభోదయ): వికారాబాద్ 14 డిసెంబర్ : చేవెళ్ల : పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ - వైద్య కళాశాలలో వైద్య కళాశాల మరియు ఐఎస్ సీసీఎం ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు "స్వాస్" అవగాహన శిక్షణ కార్యక్రమలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ గణేశ్యాం, డైరెక్టర్లు చందన రెడ్డి, శివకుమార్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, డాక్టర్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ జోయా రాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి , సీతారాం రెడ్డి,కళాశాల వైద్యులు. ప్రాణాపాయ స్థితిలో శ్వాస పెంచి ప్రాణాలను కాపాడే అవగాహన, నైపుణ్యం,పరికరాల వినియోగం మీద వైద్యులకు శిక్షణ ఎంతో అవసరం : పట్నం మహేందర్ రెడ్డి గారు...



## 1999-2000 సంవత్సరానికి చెందిన పదవ తరగతి (జడ్పీహెచ్ స్కూలు) పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### విద్య నేర్పిన గురువులకు ఘన సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు

### 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంకు

### తరలివచ్చి సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

### పేదరికం విద్యకు అడ్డు కాకూడదు- ఉపాధ్యాయ బృందం



నేటి శుభోదయ న్యూస్,,, వెలుగోడు...: వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ పాఠశాల 1999 -2000 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వంగా కలుసుకున్నారు. ముందుగా పూర్వ విద్యార్థులు బాణాసంచా కాల్చుతూ బాజా, భజంత్రీలతో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి పాఠశాల వరకు పాదయాత్ర చేశారు. అనంతరం సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేయించారు.వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాలల లోపాఠశాల హెచ్ఎం సత్యనారాయణ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బయ్య, రంగారెడ్డి, సత్యనారాయణ ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు. మక్బుల్ భాష ,ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ,శివకుమార్, ఈశ్వరయ్య ,సుదర్శనం, మహమ్మద్ ఇక్బాల్, రాజు, రవి శంకర్ శర్మ ,రామకృష్ణ, నర్సింహులు మాట్లాడుతూ, ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో అన్న సినీ గేయం ఈ విద్యార్థులకు సరిపోతుందన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడినటువంటి విద్యను అందించాలన్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పాఠాలు చెప్పిన గురువులను, చదువుకున్న పాఠశాలను, పుట్టిన ఊరుని ఎప్పటికీ మరువరాదు అన్నారు.విద్యకు పేదరికం అడ్డు కాకూడదు అన్నారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి భారత దేశంలోని నలుమూలల నుండి తమ మిత్రబృందాన్ని కలుసుకోవడానికి పూర్వ విద్యార్థులు తరలి వచ్చారు.మిత్ర బృందం ఒకరినొకరు పరిచయం చేసుకొని ఆనందంగా కలుసుకొని చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగారు.మిత్ర బృందం తాము చదువుకున్న సమయంలో చేసిన అల్లర్లు ఉపాధ్యాయులచే తిన్న తిట్లు, దెబ్బలను గుర్తు చేసుకుంటూ ఆనంద లోకంలో మునిగిపోయారు.అనంతరం పాఠాలు నేర్పిన గురువులను దృశ్యాలువలు, పూలమాలలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.తదుపరి మిత్ర బృందానికి మెమొంటోలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు జయరామిరెడ్డి, సుల్తాన్ మొహిద్దిన్ లతోపాటు మరియు 1999- 2000 మిత్రబృందం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'పల్లె నిద్ర' కార్యక్రమంలో ఎస్.ఐ చంద్రశేఖర్



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, పోలవరం డిఎస్పీ శ్రీ ఎం.వెంకటేశ్వరరావు యొక్క ఆదేశాలపై పోలవరం సి ఐ బాల సురేష్ బాబు ఆధ్వర్యంలో కొయ్యలగూడెం ఎస్.ఐ చంద్ర శేఖర్ వారి సిబ్బందితో కలిసి కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలతో నేరుగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలు చిన్నపాటి సమస్యలను పెద్దల సహకారంతో పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్.ఐ చంద్రశేఖర్ సూచించారు. ముఖ్యంగా, మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 'పల్లెనిద్ర' కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువై, భద్రతాపరమైన అంశాలపై అవగాహన కల్పించారన్నారు. ప్రజలందరూ ఆర్థిక అవసరాలకు విఘాతం కలిగించే మరియు కుటుంబాలలో సమస్యలకు దారితీసే అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కొయ్యలగూడెం ఎస్.ఐ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. యువత పేకాట, కోడి పందాలు వంటి జూద క్రీడలకు దూరంగా ఉండాలని ఇవి తక్షణ ఆనందాన్నిచ్చినట్లు అనిపించినా, దీర్ఘకాలంలో తీవ్రమైన ఆర్థిక నష్టాలను మరియు కుటుంబ కలహాలను మిగులుస్తాయి అని ఎస్ ఐ చంద్రశేఖర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే నాటు సారా తయారీ లేదా విక్రయాలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయి అని, ఎవరైనా నాటు సారా తయారు చేసినా, విక్రయించినా, లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా. వారి యొక్క వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ చంద్రశేఖర్ సూచించారు. సమాచారం అందించడానికి సంప్రదించ వలసిన నెంబర్ లు, 112 లేదా కొయ్యలగూడెం ఎస్.ఐ ఫోన్ నెంబర్ 9440796666 సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని కొయ్యల గూడెం ఎస్.ఐ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు



## వెలుగోడులో విశ్వ హిందూ సమ్మేళనం

### ముఖ్యఅతిథిగా బండి ఆత్మకూరు కాకనూరు

### శ్రీ శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివ యోగేంద్ర సరస్వతి స్వామి

### హిందూ సమ్మేళనకు భారీగా తరలివచ్చిన తరలివచ్చిన హిందువులు




నేటి శుభోదయ న్యూస్లి,,, వెలుగోడు...: వెలుగోడు మండలంలోని వెలుగోడు గ్రామంలో జి బి యం పాత పాఠశాల నందు బండి ఆత్మకూరు కాకనూరు శ్రీ శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివ యోగేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో విశ్వ హిందూ సమ్మేళనం సమావేశం నిర్వహించడం జరిగినది శ్రీ శివ యోగేంద్ర సరస్వతి స్వామి మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాల పూర్తయినందుకు విశ్వ హిందూ సమ్మేళనం మీరు వెలుగోడులో నిర్వహించడం చాలా మంచి శుభపరిణామం. అలాగే మనము హిందువుగా పుట్టడం గత జన్మలో చేసుకున్న పుణ్యం. ప్రతి హిందువు లో శివుడు మరియు ప్రతి దేవుడు ఐక్యమే ఉంటాడు. ప్రతి హిందువు సనాతన ధర్మంలో పాటించి వారి కుటుంబంలో ఉన్న వారికి పుట్టిన ప్రతి పిల్లవాళ్ళకు మన ధర్మం గురించి చెప్పి పూజ విధానాలను ను అలవర్చాలి. ప్రతి హిందువును కులం ను పక్కనపెట్టి నేను హిందువు ను అని గమనించి హిందువులకు ఏకం కావాలి.మన పిల్లలకు ధర్మం గురించి చెప్పాలి. ప్రతి హిందువు తప్పకుండా సనాతన ధర్మం పాటించాలి. ఈ విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం లో ముఖ్య అతిథిగా అపర్ణ దీపిక, బండి ఆత్మకూరు కాకనూరు శ్రీ శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివ యోగేంద్ర సరస్వతి స్వామి మరియు శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత భయ్యా శ్రీనివాస్ మరియు హిందూ పరిషత్ కార్యదర్శి రాఘవ రెడ్డీ, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లాలం సుధాకర్ మరియు బిజివైఎం నాయకులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## 25 న "స్వరాజ్ మధుర స్వరాలు"



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో"స్వరాజ్ మధుర స్వరాలు" శీర్షికన సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు జి.కుటుంబరావు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 'పాడనా తెలుగు పాట, పేరుతో గాన లహరి జరుగుతుందని సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రముఖ గాయకులచే స్వరాజ్ మధుర స్వరాల సినీ సంగీత విభావరి వుంటుందని వివరించారు.ఈ కార్యక్రమానికి కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కేశవపల్లి సర్పంచ్ అభ్యర్థిగా గెలిచినా మబ్బు పావనిమణిక్యం కీ శుభాకాంక్షలు..

### లచ్చగొని శ్రీకాంత్ యాదవ్.



నేటి శుభోదయ ప్రతినిధి..: నవపేట మండలం కేశవపల్లి గ్రామంలో కత్తెర గుర్తుతో పోటీ చేసి 77 ఓట్ల మెజారిటీ గెలుపొందిన మబ్బు పావని మాణిక్యం కీ శుభాకాంక్షలు తెలియజేసిన రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్. ఈ సందర్భంగా మబ్బు పావని మాణిక్యం మాట్లాడుతూ.. ప్రజా సేవకులు గా ప్రజలకోసం పనిచేస్తూ ఏ కష్టం వచ్చినా నన్ను నమ్మిన నా ప్రజలే వెంబడి ఉంటూ వాళ్లకి తోడు నీడగా ఉంటూ కేశపల్లి గ్రామాన్ని కన్న బిడ్డల చూసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని చెప్పుకొచ్చారు.నా గెలుపు ను నా ఊరు ప్రజలకే అంకితం చేస్తున్న అని చెప్పుకొచ్చారు, ఓటు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని, సర్పంచ్ గా గెలిపించినందుకు మా ఊరి కుటుంబ సభ్యులందరికీ రుణపడి ఉంటానుఅని మబ్బు పావని మాణిక్యం దంపతులు ఈ సందర్భంగా తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ఇందల్వాయి,ధర్పల్లి రెండవ విడుత ఎన్నికల పోలింగ్ కేంద్రాల బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ సరళిని పరిశీలించిన పోలీస్ కమీషనర్





**(నేటి శుభోదయ):** రెండవ విడత ఎన్నికలలో భాగంగా ఇందల్వాయి,ధర్పల్లి మండలంల కేంద్రంలోని తిర్మన్ పల్లి,రామడుగు గ్రామాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రలను ఆదివారం సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు,భద్రతా చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.ప్రజలు శాంతి యూత వాతావరణంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ సామ శ్రీనివాస్,ఎస్.ఐ హరి బాబు,ఆర్వో అధికారులు గంగయ్య,శ్రీనివాస్,జిలాని,అధికారులు గలరు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎక్మామిడి గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు





నేటి శుభోదయ వికారాబాద్ 14 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని ఎక్మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐ ఏ స్ గారు ఈరోజు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయాల్సిందిగా పిలుపునిస్తున్నారు" అని తెలిపారు. కలెక్టర్ తన పర్యటనలో సిబ్బంది సేవల పరంగా ఉన్న ఏర్పాట్లను, భద్రతా పరంగా తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు, సిబ్బందిని ఆత్మీయంగా ప్రోత్సహించారు.

# జగ్గయ్యపేటలో హిందూ సమ్మేళనం మహాసభ








ఎన్టీఆర్ జిల్లా , జగ్గయ్యపేట డిసెంబర్ 14 ( బేతురంగా - నేటి శుభోదయం) జగ్గయ్యపేటలో హిందూ సమాజ ఐక్యతను బలపరచే లక్ష్యంతో హిందూ సమ్మేళనం ఆహ్వాన కమిటీ వారు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్ని కులాలకు చెందిన పెద్దలను కలుపుకొని, కుల భేదాలు పక్కనపెట్టి హిందువులంతా ఒక్కటేనన్న భావనను ఈ సభ ద్వారా వ్యక్తం చేశారు మనం హిందువులం హిందువులంతా ఒకటే గడప లోపల కులం గడప దాటితే హిందువులం" అనే నినాదాలతో ఐక్యత సందేశాన్ని ప్రజల్లో బలంగా తీసుకెళ్లారు. కలసి ఉంటే హిందూ సమాజం బలపడుతుందని, విడిపోతే బలహీనమవుతుందని వక్తలు తమ ప్రసంగాల్లో వివరించారు. దేశవ్యాప్తంగా దాదాపు 80 వేల ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలు జరుగుతున్నట్టు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ శివ క్షేత్ర పీఠాధిపతులు శివ స్వామీజీ, గురువర్యులు బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మి నరసింహశాస్త్రి, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), ఆర్ఎస్ఎస్ నేత దువ్వాడ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికిమించిబస్ లో ప్రయాణికులు!...

### ప్రజలరక్షణవిషయంలో!... నో కాంప్రమైజ్!...

### బస్సును సీజ్ చేసిన చింతూరు పోలీసులు!...




కూనవరం:- డిసెంబర్ 14: చింతూరుడివిజన్( నేటి శుభోదయం): పరిమితికి మించిబస్సులో ప్రయాణికులను ఎక్కించుకొని, చింతూరు మీదుగా విజయవాడ,వెళ్తున్న బస్ ను నిబంధనలు పాటించని కారణంగా బస్ ను చింతూరు ఎస్సై రమేష్, శనివారం రాత్రి సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఒడిశా,రాష్ట్రం నుండి కుంటమీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని"చట్టి జంక్షన్ నుండి విజయవాడ వెళుతుండగా చట్టి వద్ద ఎస్సై తనిఖీలు నిర్వహించారు. సంగీత ట్రావెల్స్ కు చెందిన బస్సులో 110 మంది ప్రయాణికులు ప్రయాణించటం గమనించి బస్సును సీజ్ చేశామని ఎస్సై రమేష్,చెప్పారు.నిబంధనల ప్రకారం35 మందిబస్సులో ప్రయాణం చేయాల్సి ఉండగా.ఈ బస్సులోపరిమితికి మించి సుమారు మైనర్లు,మేజర్లు,చంటి పిల్లలతో సహా సుమారు 110 మందిప్రయాణిస్తున్నారని వివరించారు.ఇదిగమనించి బస్సును సీజ్ చేశామని సూచించారు.అలాగే బస్సు(సి.జి 19 యఫ్ 3366)లో డ్రైవర్లుఇద్దరు ఉండాల్సిఉండగా!ఒక డ్రైవర్ డ్రైవ్ చేస్తున్నారు.ఇటీవల ట్రావెల్ బస్సులు ప్రమాదాలకు గురికావటం జరుగుతుందని,ముందస్తు జాగ్రత్తలుదృశ్య ప్రభుత్వ నిర్ణయం మేరకు నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల రాష్ట్రప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసిందని వివరించారు.గురువారం రాత్రి మారేడుమిల్లి



"ఘాట్ రోడ్లో" ట్రావెల్ బస్సు బోల్తా కొట్టిన విషయం తెలిసిందే.ఈప్రమాదంలో 9 మంది మృతి చెందారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా!మారేడుమిల్లి,"ఘాట్ రోడ్ లో" శనివారం నుండి రాత్రి పది నుండి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించినట్లు, చింతూరు,సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ మీడియాకు తెలిపారు. సంగీత ట్రావెల్ బస్సుపై కేసు నమోదు చేసినట్లు వివరించారు

## వంగవీటి మోహనరంగా విగ్రహన్ని ఆవిష్కరించిన రంగా కుమార్తె ఆశాకిరణ్



మచిలీపట్నం, డిసెంబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ):మచిలీపట్టణంలోని వలంద పాలెం లో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా విగ్రహన్ని అయన రంగా కుమార్తె ఆశాకిరణ్ ఆవిష్కరించారు..అనంతరం ఆశాకిరణ్ నగరంలో ఉన్న ప్రముఖుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు, కుల సంఘ నాయకులు, మచిలీపట్నం డిప్యూటీ మేయర్ శీలం భారతి, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ సంగీత విభావరి





ఖమ్మం, నేటి శుభోదయ ::: పద్మ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా ఆదివారం భక్తరామ దాసు కళాక్షేత్రంలో 'అర్ధశత గాన స్వరసుధార్చన పసందైన రోజు' అనే సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ముందుగా ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . తేలుతూ ఆనాటి ఘంటసాల సూపర్ హిట్ పాటలను ఆలపించారు . ఈ కార్యక్రమంలో స్వర సుధా అధ్యక్షులు కె.మాధవరావు , స్వరసుధ అధ్యక్షులు కె.మాధవరావు , వి.వి.రెడ్డి , పి జ వినయ్ కుమార్ , పిన్నెల్లి యాదగిరి , కె.వి.రమణారావు , కె.జనార్ధన్ రావు , యం.డి.జాఫర్ , ఇసనపల్లి నగేష్ , ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డా "నాగబత్తిని రవి , భలేమంచిరోజు" ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.వాసుదేవ్ , నెల నెలా వెన్నెల ప్రధాన కార్యదర్శి అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్ , యం.పి.డి.ఓ. కళావాచస్పతి, ప్రముఖ వ్యాఖ్యాత జి. రవీందర్, ప్రముఖ గాయనీ , గాయకులు , సంగీత సహకారం సూర్యతేజ హైద్రాబాద్ స్వరసుధ బృందం ఖమ్మం వారు పాల్గొన్నారు .



## ఆటల పోటీల్లో అదరగొట్టిన దేవీపట్నం ఉపాధ్యాయులు





అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం. నేటి శుభోదయ. డిసెంబర్14: ఈరోజు రంపచోడవరం లో 11 మండలాలు రెండు రోజులుగా జరుగుతున్న మహిళల ఉపాధ్యాయుల ఆటల పోటీలో త్రో బాల్ లో విన్నర్ గా చింతూరు మండలం రన్నర్ గా దేవి పట్నం మండల ఉపాధ్యాయులు విజయం సాధిం సారు రంపచోడవరం జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి చేతుల మీదుగా కప్పును అందించడం జరిగింది.

# కేకే మెడికల్ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 14 నేటి శుభోదయ: నిజామాబాద్ పట్టణంలోని ఖిల్లా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కేకే మెడికల్ హాల్‌ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పట్టణ వాసులకు అవసరమైన అన్ని రకాల మందులు ఒకే చోట అందించే విధంగా ఈ మెడికల్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు.వైద్య రంగంలో సేవాభావంతో ముందుకు వచ్చే వారు సమాజానికి ఎంతో మేలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, వ్యాపారవేత్తలు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.మెడికల్ హాల్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు మందులు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# లక్ష్మాపురంలో మినరల్ వాటర్ ప్లాంట్ కు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి భూమి పూజ



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి గ్రామ ప్రజలు తాగేందుకు శుద్ధి చేసిన మంచి నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సుజాత, టీడీపీ నాయకులు సురేష్ రెడ్డి, శరత్ గౌడ్, బలరాం, జయరామిరెడ్డి, బసవ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: ఎయుటిఎఫ్ నూతన కమిటీ ఆదివారం నాడు ఎన్నిక జరిగింది . చింతూరు మండల యుటిఎఫ్ కమిటీ జనరల్ కౌన్సిల్ సమావేశం మండల కమిటీ అధ్యక్షులు ఎంసోమరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా గౌ.అధ్యక్షులు పి కిష్టయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు. ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ఉపాధ్యాయులపై బోధనేతర పనులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ లో అధ్యాయనం, సామాజిక దృక్పథం కలిగి ఉండాలని ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలను తెలుసుకుంటూ ఫెడరేషన్ అభివృద్ధికి పాటుపడాలన్నారు. యుటిఎఫ్ సంఘం బలోపేతానికి అందరి సహకారం అవసరమన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ వారు ఆదర్శంగా నిలవాలని ఫెడరేషన్కు మంచి తోడ్పాటు అందించాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలు వాటి పరిష్కారంపై మరియు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సంఘం ద్వారా సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. 1)అధ్యక్షులు: ఎం. సోమరాజు,2) ప్రధాన కార్యదర్శిగా :బి ముత్తయ్య.13మందితో కూడిన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రియమైన యువాపూర్ గ్రామ ప్రజలకు

# నా హృదయపూర్వక ధన్యవాదాలు,



నేటి శుభోదయ వికారాబాద్ 14 డిసెంబర్ :: ఈ పంచాయతీ ఎన్నికల్లో మీరు నాపై ఉంచిన నమ్మకానికి, చూపిన ప్రేమకు, విశ్వాసానికి ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని/కృతజ్ఞురాలిని. ఇది నాపై ఒక పెద్ద బాధ్యత. మీరు ఇచ్చిన ప్రతి ఓటు, నాకు గ్రామ అభివృద్ధికి సంకల్పాన్ని మరింత బలంగా ఇచ్చింది. నా పాలనలో: గ్రామ రహదారుల అభివృద్ధి తాగునీటి సమస్యలు పరిష్కారం యువతకు ఉపాధి మార్గాలు మహిళల సాధికారత కోసం కార్యక్రమాలు పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలు అన్నివర్గాల ప్రజల కోసం అందుబాటులో ఉండే శైలిలో పాలన మీ సహకారం, సూచనలు, ఆత్మీయత ఎల్లప్పుడూ నా విజయానికి కారణం. ఈ విజయాన్ని నా వ్యక్తిగత గెలుపుగా కాకుండా, మన గ్రామ ప్రజల విజయం గా భావిస్తున్నాను. "మన ఊరు – మన అభివృద్ధి – మన బాధ్యత" అనే భావనతో ముందుకు సాగుదాం. మళ్లీ మరోసారి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. మీ సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే, శివనీల లక్ష్మణ్ యువాపూర్ గ్రామ పంచాయతీ నవాబ్పేట మండలం వికారాబాద్ జిల్లా

## రామ్ నగర గ్రామ సర్పంచ్ గా అంశాల స్వామి ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 14 నేటి శుభోదయ: రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలలో నిజామాబాద్ రూరల్ మండల్ రామ్ నగర గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంశాల స్వామి భారీ మెజార్టీతో విజయం సాధించారు.మొత్తం 979 ఓట్లు పోలింగ్ కాగా 580 ఓట్లతో ఘన విజయం సాధించారు.అంతేకాకుండా తన వర్గంలోని పదిమంది వార్డ్ మెంబర్లను కూడా రాంనగర్ గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారు.అంశాల స్వామి మాట్లాడుతూ రామ్ నగర గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తన తోడ్పాటు,సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## సిరికొండ పరిధిలోని రెండవ విడుత ఎన్నికల పోలింగ్ కేంద్రాల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లు,పోలింగ్ సరళిని పరిశీలించిన పోలీస్ కమీషనర్



**(నేటి శుభోదయ):** రెండవ విడత ఎన్నికలలో భాగంగా సిరికొండ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంను సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్.,ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు,భద్రతా చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు శాంతి యూత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సందర్బంగా ధర్పల్లి సి.ఐ బిక్షపతి,ఎస్.ఐ లక్ష్మయ్య,ఆర్వో అధికారులు వెంకట్ రమణా రెడ్డి సంబంధిత అధికారులు ఉన్నారు.

## 'రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయ లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలి..'

### విశాఖపట్నంలోని ఆ శాఖ డైరెక్టర్ సునీతకి విజ్ఞప్తి చేసిన ఏఎంసీ చైర్మన్ శ్రీమతి తనకాల వెంకటరమణమ్మ నాగేశ్వరరావు..








కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయ లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఆ శాఖ డైరెక్టర్ సునీత కు ఏ.ఎం.సి. చైర్మన్ శ్రీమతి తనకాల వెంకటరమణమ్మ నాగేశ్వరరావులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఏఎంసీ చైర్మన్ ల అవగాహన సదస్సు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సునీతను రాజానగరం ఏఎంసీ చైర్మన్ శ్రీమతి తనకాల వెంకటరమణమ్మ నాగేశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రైతుల వ్యవసాయ పంటలను రవాణా చేసుకునేందుకు అనుగుణంగా ప్రధాన రహదారులకు అనుబంధంగా ఉన్న లింకు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలో లింకు రోడ్ల నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేసి సహకరించాలని ఈ సందర్భంగా వెంకటరమణమ్మ నాగేశ్వరరావు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై డైరెక్టర్ సునీత సానుకూలంగా స్పందించినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు 'నేటి శుభోదయ ప్రతినిధి' కి తెలియజేశారు.

## లక్ష్మాపురంలో మినరల్ వాటర్ ప్లాంట్ కు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి భూమి పూజ




నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి గ్రామ ప్రజలు తాగేందుకు శుద్ధి చేసిన మంచి నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సుజాత, టీడీపీ నాయకులు సురేష్ రెడ్డి, శరత్ గౌడ్, బలరాం, జయరామిరెడ్డి, బసవ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భరతనాట్యంలో చిన్నారుల ప్రతిభ




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి చెందిన అభినయ రుద్ర నాట్యలయం విద్యార్థులు భరతనాట్యం పోటీల్లో ప్రతిభ చాటారు. కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో ఆదివారం సౌత్ ఇండియా డాన్స్ కాంపిటీషన్-2025 పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా అభినయ రుద్ర నాట్యలయణ విద్యార్థులు, పలు విభాగాల్లో భరతనాట్య ప్రదర్శనలు ఇచ్చి



బహుమతులను గెలుచుకున్నారు. సీనియర్స్, సబ్ జూనియర్ గ్రూప్ విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించగా సోలో సీనియర్స్ విభాగంలో రుగ్విజ తృతీయ, సోలో జూనియర్స్ విభాగంలో రితిక ప్రథమ, సోలో సబ్ జూనియర్స్ విభాగంలో వర్ణిక, రోనిక తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. భరతనాట్య గురువు కణతాల ఫణీల్ తో పాటు విజేతలకు అతిథులు, నిర్వాహకులు ట్రోఫీలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థినులు భాగ్యశాన్ని సహస్ర, హేమశ్రీ నిత్యశ్రీ ప్రహర్షిత, మాన్విత, శాన్వి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు

# ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి

### రాష్ట్ర గౌడ సంఘ నాయకుడు కొనకళ్ళ బుల్లయ్య



గుడివాడ, డిసెంబర్ 14 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గౌడ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని రాష్ట్ర గౌడ సంఘ నాయకులు కొనకళ్ళ జగన్నాధం ( బుల్లయ్య ) అన్నారు. ఆదివారం రాత్రి బేతవోలులో గుడివాడ గౌడ సంక్షేమ సంఘ అధ్యక్షుడు రాజులపాటి వీరబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గౌతు లచ్చన్న స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని అన్నారు. కల్యాణ మండపం నిర్మాణం కోసం చేయి చేయి కలపడం శుభపరిణామమన్నారు.





తన తండ్రి కొనకళ్ళ గణపతి దగ్గరకు ఎంతో మంది వచ్చేవారాని అందరికి న్యాయం చేసేవారని అదే విధానాన్ని తాము పనికిపుచ్చుకున్నామన్నారు. నూతన సంఘ అధ్యక్షుడు రాజులపాటి వీరబాబు మాట్లాడుతు గుడివాడలో గౌడ కల్యాణమండపం నిర్మాణం కోసమే తాను అధ్యక్ష పదవి తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని పార్టీలు గౌడకులాన్ని వాడుకున్నాయే తప్పా తమకు ఉపయోగపడలేదన్నారు. తాను కల్యాణమండపం నిర్మాణం చేపట్టే వరకు నిద్రపోయేదిలేదన్నారు. తన వంతు విరాళాంగా 5 లక్షలు ఇస్తానని ప్రకటించారు. అలాగే పలువురు తమవంతుగా విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. 2026లోగా స్థలాన్ని కొనుగోలు చేసి శంకుస్థాపన తేదీ తెలియచేస్తామని పెద్దల సమక్షంలో హామీ ఇచ్చారు. ప్రమాణస్వీకార సమావేశంలో మహిళా సంఘ అధ్యక్షురాలు సుధారాణి, యువమిత్ర అధ్యక్షుడు హరిబాబు, అంగర రంగనాథ్, శౌంఠి ఆంజనేయులు, గూడవల్లి కృష్ణార్జున, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తొలత గౌత్తులచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఎమ్మెల్యేను కలుసుకున్న చిన్న ఎల్కిచర్ల

### గ్రామ సర్పంచ్ మరాఠీ రాజు, డిప్యూటీ సర్పంచ్ మహేష్ యాదవ్

### కాంగ్రెస్ సీనియర్ నేత కలిం భాయ్ ఆధ్వర్యంలో

### గ్రామం నుండి భారీ ఎత్తున కన్వాయ్ తో ర్యాలీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 14: గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న ఎల్కిచర్ల గ్రామం అభివృద్ధి పరంగా వెనకంజ వేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొందూరు మండలం చిన్న ఎలికిచర్ల గ్రామం నూతనంగా ఎంపికైన సర్పంచ్ మరాఠి రాజు డిప్యూటీ సర్పంచ్ మహేష్ యాదవ్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మాజీ కోఆప్షన్ సభ్యులు కలీం భాయ్ ఆధ్వర్యంలో యువనేత అక్రమ్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామం నుండి పెద్ద ఎత్తున షాద్ నగర్ ఎమ్మెల్యే గృహం వద్దకు ర్యాలీగా బయలుదేరి వచ్చారు. ఎమ్మెల్యే శంకర్ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ తదితర గ్రామ పెద్దలను ప్రత్యేకంగా సన్మానించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యం చేశారని అందుకే ప్రజా పాలన వచ్చాక గ్రామ స్వరాజ్యం కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాల నిధులు విధులను కల్పిస్తుందని అన్నారు. ఎంతో కష్టపడి వేయాప్రాయాసులకు వచ్చి గ్రామంలో ప్రజా మద్దతు కూడగట్టుకుని గెలిపించడం సంతోషకరమని మాజీ కోఆప్షన్ సభ్యులు కలీం భాయ్ తతర పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి గెలుపు కృషి చేసినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యతగా గ్రామాల్లో ముందుకు సాగాలని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని గ్రామానికి తన వంతు కృషి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాఠీ రాజు ఉప సర్పంచ్ మహేశ్ యాదవ్ వార్డు సభ్యులు సువర్ణ ఆంజనేయులు, యూనుస్ బాయ్ మరాఠి భీమయ్య సిద్దు గోపి రవి నక్క లక్ష్మయ్య మాజీ సర్పంచ్ కృష్ణ పంచారాములు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

# "గంగా" ను వరించిన విజయం



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మునిగేపల్లి లో "గంగా" స్రవంతి ని రెండో దఫా జరిగిన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం వరించింది. వివరాల్లోకి వెళితే... కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన గంగా స్రవంతి 275 ఓట్లతో విజయం దుందుభి మోగించింది. గ్రామాల్లో ఉన్న ఎనిమిది వార్డుల్లో ఆరు వార్డుల్లో విజయం సాధించింది. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గా గంగా స్రవంతి, ఉప సర్పంచ్ గా గార్లపాటి శంకర్ లు ఎన్నికయ్యారు. తన గెలుపు కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రైల్వే మూడో లైన్ భూ నిర్వాసితుల పరిహారంలో గోల్మాల్

### మధిర లో రాయల్ లాడ్జి భవనంలో నలుగులు వాటాదారులు కానీ ముగ్గురికే పరిహారం, ఒకరికి అన్యాయం

### 68 లక్షల నష్టపరిహారంలో అధికారుల చేతివాటం ఎంత

### అధికారులు కావాలనే ముగ్గురికి పరిహారం ఇచ్చి ఒకరిని విస్మరించారా

### అధికారుల చుట్టూ తిరుగుతున్న అందని పరిహారం

### సర్వే చేసిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న వైనం

### రాయల్ లాడ్జి భవనం కూల్చివేయాలంటూ అధికారులు నోటీసులు

### ఆవేదనతో భర్త గుండెపోటుతో మృతి

### తల్లి కొడుకులు న్యాయం కోసం పోరాటం




మధిర, నేటి శుభోదయ ::: మధిర పట్టణంలోని రైల్వే మూడవ లైన్ నిర్మాణం కోసం చేపట్టిన భూ సర్వేలో 12-418,12-417/1 ఇంటి నెంబర్లు కలిగిన భవనానికి అధికారులు సర్వే చేసి 68 లక్షల రూపాయలు నష్టపరిహారం కింద చెల్లించగా నలుగురు వాటాదారులకు రావలసిన పరిహారం కేవలం ముగ్గురికి మాత్రమే అందించిన వైనం మధిర మున్సిపాలిటీలో వెలుగు చూసింది. గత కొంతకాలంగా రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల్లో భూనిర్వాసితులకు రైల్వే శాఖ ఇచ్చిన పరిహారంలో నలుగురికి అందాల్సిన పరిహారం కేవలం ఇంటి నెంబర్లు మార్పు చేసి ముగ్గురే పొందారు. మొత్తం రాయల్ లాడ్జి భవన్ స్థలం 190 గజాలు ఉండగా ఇందులో 63 గజాలు రైల్వే శాఖ తీసుకోగా దానికి పరిహారం 63 గజాలకు గాను 31 లక్షలు పరిహారం ఇచ్చారు. ఇదే సర్వే నెంబర్లు లో రాయల్ లాడ్జ్ పేరుతో ఉన్న భవనంలో చింతల ప్రసాదు, చింతల గోపాల్, చింతల శ్రీను బిళ్ళ కంటి నాగేశ్వరావు వాటాదాలుగా రిజిస్ట్రేషన్ పొంది ఉన్నారు. కాగా 190 గజాల్లోని 63 గజాలు పోగా 127 గజాల్లో ఉన్న భవనం కూల్చివేతకు కూడా రూ 68 లక్షల రూపాయలు రైల్వే శాఖ నష్టపరిహారం అందించారు. అయితే ఈ నష్టపరిహారం లోని 21 గజం రిజిస్ట్రేషన్ కలిగిన నాలుగో వాటా దారుడు బిల్ల కంటి నాగేశ్వరావు కు 68 లక్షల రూపాయల్లో 21 గజాలకు నష్టపరిహారం రావాల్సి ఉండగా సంబంధిత అధికారులు 68 లక్షలను నాలుగో వాటాదారుడైన నాగేశ్వరరావు ఇవ్వకుండా కేవలం ముగ్గురికి ఇచ్చారు. ఈ విషయంపై నాలుగో వాటాదారులమైన మాకు అన్యాయం జరిగిందని అనేక సార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో ఆవేదన చెంది గుండె పోటుతో ఇటీవల కాలంలో ఆ భర్త నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తధానానంతరం నాగేశ్వరావు భార్య లక్ష్మీ కొడుకు వెంకటేశ్వర్లు అధికారులకు న్యాయం చేయండి మాకు నష్టపరిహారం అందించండి అని అధికారులను వేడుకున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. నష్టపరిహారం విషయంలో తాత్సారం చేస్తున్నారని బాధితులు కన్నీటి పరమంతం చెందుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఆర్డీవో, హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేయగా వారు క్రింది స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు సర్వే చేసి వాస్తవాలను ఉన్నతాధికాలు చెప్పడంలో తాత్సారం చేస్తున్నారని బాధితులు తెలిపారు. 21 గజాలకు రిజిస్ట్రేషన్ చేసుకొని గత 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీకి ఇంటి పన్ను చెల్లిస్తున్నప్పటికీ నష్టపరిహారం అందించడంలో అధికారుల నిర్లక్ష్యానికి కారణం, రూ 68 లక్షల లో అధికారల చేతివాటం చూపించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముగ్గురు వాటాదారుల్లో ఒక వాటా దారుడు న్యాయవాది కావడంతో అతనికి భయపడి నష్టపరిహారం నలుగురికి చందాల్సి ఉండగా ముగ్గురికే ఇచ్చినట్లు బాధితులు వాపోతున్నారు. న్యాయవాది కావాలనే మా కుటుంబానికి అన్యాయం చేస్తున్నాడని నా భర్త చనిపోయిన కనికరించకుండా నాకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వకుండా ముగ్గురే కాజేశారని కన్నీరుగా బాధితులు విలపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని మాకు రావాల్సిన నష్టపరిహారం అందించాలని లేనిపక్షంలో ఆత్మహత్య లే శరణ్యమని బాధితులు మీడియా ముందు వాపోయారు.

# దండుమైలారం గ్రామాభివృద్ధికి బిట్ల సుదర్శన్ రెడ్డిని గెలిపించండి

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. నిట్టు శ్రీశైలం.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి డిసెంబర్ 13: ఇబ్రహీంపట్నం దండు మైలారం గ్రామం పరిధిలోని సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన బిట్ల సుదర్శన్ రెడ్డి నీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్థులు అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజార్టిటీ తో గెలిపించాలని బిజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. నిట్టు శ్రీశైలం దండు మైలారం గ్రామస్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం దండుమైలారం లో నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎన్నికల్ల ప్రచారానికి



నిట్టు శ్రీశైలం హాజరై బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల సుదర్శన్ రెడ్డి కత్తెర గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ శ్రీశైలం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ 5వేల పైచిలుకు ఓట్లు ఉన్న దండుమైలారం గ్రామపంచాయతీ మరింతగా అభివృద్ధి చెందడానికి బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల సుదర్శన్ రెడ్డి ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన సుదర్శన్ రెడ్డికి దండుమైలారం గ్రామంపై సంపూర్ణ అవగాహన ఉన్న నేపథ్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చారన్నారు. ఇప్పటికీ గ్రామంలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్న చందంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే సర్పంచి ఎన్నికల్లో దండు మైలారం సమస్యల శాశ్వత పరిష్కారానికి నిజాయితీపరుడైన బిట్ల సుదర్శన్ రెడ్డి కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులకు పిలుపు నిచ్చారు. బిట్ల సుదర్శన్ రెడ్డిని గెలిపించిన అనంతరం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తో తనకు ఉన్న చొరవతో



దండు మైలారం గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కావున బిట్ల సుదర్శన్ రెడ్డి కి గ్రామస్తులు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండు మైలారం మాజీ సర్పంచులు రమణమౌని మల్లేశ్వరి జంగయ్య , చీమల జగన్నాథం , మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు గుత్తికొండ వెంకట్రావు , బిజెపి బూత్ అధ్యక్షులు ఉదారి శివకుమార్ ముదిరాజ్, బిజెపి నాయకులు చింతల నరసింహ ముదిరాజ్, నరేష్ రజక, బిఆర్ఎస్ నాయకులు పొన్నాల జంగయ్య ముదిరాజ్, చీమల ధనరాజ్, యాట కుమార్,బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాస్తవాలను ప్రతిబింబించడంలో

# జర్నలిస్టు "సాయి" స్టయిలే వేరు

### షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ

### టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్

### ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ సాయినాద్ రెడ్డి జన్మదిన వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 14 : వాస్తవలను ప్రతిబింబించడంలో ఆర్ టివి సాయినాథ్ రెడ్డి స్టైల్ వేరని టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.డి ఖాజాపాషా కేపీ అన్నారు. కేపీ స్వగృహంలో టీయూడబ్ల్యూజెఫ్ షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ సాయి నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పాల్గొని సాయి నాథ్ రెడ్డిని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఖాజాపాషా కెపి మాట్లాడుతూ...సమాజంలోని సమస్యలను వెలికి తీసే బాధ్యత జర్నలిస్టులదే అని పేర్కొన్నారు. ప్రజల తరఫున నిలబడి నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వృత్తిపరంగా నిబద్ధతతో, నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల కృషి అభినందనీయమని కొనియాడారు. జర్నలిస్టుల విలువలు బలపరిచేలా నడుచుకోవాలని సూచించారు. జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజాసేవ అని తెలిపారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. తన జన్మదినాన్ని జర్నలిస్టుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ నాయకులు రాకేష్, భైరమోని మహేష్, శ్రీనివాస్, శేఖర్, కృష్ణ, దిర్శనం శంకర్, వానరాశి జగన్, మల్లేష్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## టీజేయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా

# ముబారక్‌పూర్ గిరి ఎన్నిక

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రెస్ అకాడమీ వైఫల్యం : కప్పర ప్రసాద్

### రాష్ట్రవ్యాప్త పోరాటానికి టీజేయూ సిద్ధం -భారత్ జయహో



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఎ డిసెంబర్ 14: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి టీజేయూ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా బానూరులో టీజేయూ జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడిగా ముబారక్‌పూర్ గిరి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్ గౌడ్,,/ఉపాధ్యక్షులుగా ,జీ. సంతోష్ కుమార్, పోచయ్యగౌడ్..మహేష్ గౌడ్,,కార్యదర్శి,మమ్మద్ జావేద్..,గుడ్డోల్ల మల్లేష్,సహాయ కార్యదర్శులుగా ,శివకుమార్, రాజేష్,,కోశాధికారి ,సకినేలా కృష్ణ నియమించారు. ఇంతకుముందు పనిచేసిన జిల్లా కమిటీని రద్దు చేసినట్లు ప్రకటించిన కప్పర ప్రసాద్, నూతన కార్యవర్గం టీజేయూ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి మండలంలో టీజేయూ కమిటీల ఏర్పాటు తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు ఎం. ముబారక్‌పూర్ గిరి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన టీజేయూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అక్రిడిటేషన్ కార్డులు ఇప్పటికీ జారీ చేయకపోవడం దారుణమన్నారు. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇప్పటివరకు అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా, ఏ ఆసుపత్రిలోనూ హెల్త్ కార్డులు పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాగించలేవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజేయూ నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

నేటి శుభోదయ

సోమవారం - 15 - డిసెంబర్ - 2025

## పెద్దాపురం పోచమ్మ దశదిన కర్మకు టీజేయూ రాష్ట్ర నేతల ఘన నివాళులు



సంగారెడ్డి, డిసెంబర్ **(నేటి శుభోదయ):** ఐఎండబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ పెద్దాపురం నరసింహ గారి మాతృమూర్తి, పెద్దాపురం పోచమ్మ దశదిన కర్మ కార్యక్రమం భానురులో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు నేతృత్వంలోని టీజేయూ బృందం హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత పోచమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన టీజేయూ నేతలు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం డాక్టర్ పెద్దాపురం నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో టీజేయూ సంస్థ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మాట్లాడుతూ, "డాక్టర్ పెద్దాపురం నరసింహ గారు జర్నలిజం రంగంతో పాటు సామాజిక సేవలోనూ విశేష సేవలు అందిస్తున్నారు. ఇలాంటి కుటుంబానికి వచ్చిన తీరని లోటు ఎంతో బాధాకరం. టీజేయూ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రాజమౌళి గౌడ్, దేవరంపల్లి అశోక్, రాష్ట్ర కార్యదర్శి జి. దశరథ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య, రాష్ట్ర నాయకులు సిద్ధల రవి, గండ్ర నరేందర్ పాల్గొని తమ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే సంగారెడ్డి జిల్లా టీజేయూ అధ్యక్షులు ఎం. గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ , సంతోష్ పోచయ్య గౌడ్ మహమ్మద్ జావిద్ .. నవీన్ గౌడ్ మల్లేష్ తదితర జిల్లా నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై దివంగత పోచమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు...

## బలవంతపు వసూళ్లకు చెక్
### ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ ఖచ్చిత హెచ్చరిక



నేటి శుభోదయ ప్రతినిధి 14 డిసెంబర్ : టిజి: బలవంతంగా డబ్బులు వసూలు చేసే చర్యలపై ఇకపై ఎలాంటి సహనం ఉండబోదని సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కఠినంగా హెచ్చరించారు. ట్రాన్స్‌జెండర్ అనే పేరుతో ప్రజలను బెదిరించడం, ఇబ్బందులకు గురిచేయడం, బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇతరులను భయపెట్టి డబ్బులు లాగేందుకు ప్రయత్నించే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సీపీ వెల్లడించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, నిబంధనలను అతిక్రమించిన ఎవరైనా సరే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. అయితే, చట్టబద్ధంగా జీవనం సాగిస్తూ సమాజంలో గౌరవంగా జీవిస్తున్న ట్రాన్స్‌జెండర్‌ల హక్కులను పోలీసు శాఖ పూర్తిగా కాపాడుతుందని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడే కొందరి కారణంగా మొత్తం సమాజంపై ముద్ర పడకూడదన్న ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు బలవంతపు వసూళ్లు, బెదిరింపులు వంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రజల భద్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలకూ అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు.

## వికారాబాద్ జిల్లా ం రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు ఎక్కువ సర్పంచ్ స్థానాలు గెలిచారు




నేటి శుభోదయ వికారాబాద్ 14 డిసెంబర్: వికారాబాద్లో ఈ ఏడాది నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. అధికార పార్టీకి మద్దతుగా పోటీ చేసే అభ్యర్థులు వ్యక్తిగత రాజకీయ గుర్తులు లేకపోయినప్పటికీ కూడా సంప్రదాయ రాజకీయ పార్టీల మద్దతు ఆధారంగా ఎక్కువ సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించినట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం సర్పంచ్ స్థానాల మీద వచ్చిన ఫలితాల్లో అధికార పార్టీ మద్దతు అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుచుకున్నారు. ఇది లిగ్రామస్థుల అభివృద్ధి, సేవల పనితీరు పై ప్రజల్లో ఉన్న నమ్మకపు సూచికలిగా పరిగణించబడుతోంది. ప్రత్యేకంగా వికారాబాద్ జిల్లాలో కూడా అధికార పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులు చాలా జిల్లాల్లో ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నారు అనే వివరాలు ప్రచార ఫలిత నివేదికల్లో ఉన్నాయి, ఇది స్థానిక ప్రజల ఆదరణ గణాంకాలను ప్రతిబింబిస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు అధికారికంగా పార్టీ గుర్తులు లేకుండా జరుగుతాయి, కాని అభ్యర్థులు కొంతసేపు రాజకీయ పార్టీల మద్దతు పొందుతారు. ఫలితాల్లో అది స్పష్టంగా కనిపిస్తోంది.

## ఎంఐఎంతో లాలూచీ పడిన కాంగ్రెస్..
### మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్



రాజేంద్రనగర్,డిసెంబర్14 నేటి శుభోదయ: ఎంఐఎం పార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం లాలూచీ పడిందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ డిలిమిటేషన్ జరగడానికి కాంగ్రెస్ ఎంఐఎం పార్టీ కుమ్మక్కైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మైలార్ దేవ్ పల్లి డివిజన్ విభజన కేవలం రాజకీయ కోణంలోనే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో స్థానిక ఎమ్మెల్యే,ఎంఐఎం పార్టీ కుట్ర దాగి ఉందని అన్నారు.ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని,తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.వార్డుల విభజన శాస్త్రీయంగా జరగలేదని,కేవలం మజ్లిస్ రాజకీయ లబ్ధి చేకూర్చేలా హద్దులు మార్చారని గోదా పాండు యాదవ్ ఆరోపించారు.కాలనీలు,బస్తీలను రెండు, మూడు ముక్కలు చేసి ఆయా వార్డుల్లో కలుపారన్నారు.ఎంఐఎం పార్టీని మెప్పించేందుకు,వెనుకబడిన వర్గాలు,హిందూ సమాజాన్ని రాజకీయంగా నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో డివిజన్లను కావాలని వక్రీకరించి విభజించిందని ఆరోపించారు.కాంగ్రెస్-ఎంఐఎం మధ్య ఉన్న అప్రకటిత పొత్తు వల్లే ఈ డివిజన్ల విభజన జరిగిందని,ఇది ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చీకటి ఒప్పందాల ద్వారా అమలు చేసిన దారుణ నిర్ణయమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చెడం వెంకటరమణ,ఓబీసీ కన్వీనర్ బొమ్మరాజు నర్సింహా,మైనారిటీ మోర్చా డివిజన్ అధ్యక్షులు మాజహార్,కిరణ్ తుల్జ తదితరులు పాల్గొన్నారు.

# అసంబద్ధంగా డివిజన్ ల విభజన

## ఎస్.వెంకటేష్



రాజేంద్రనగర్ నేటి శుభోదయ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో డివిజన్ల విభజన అసంబద్ధంగా ఉందని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల రౌండ్ టేబుల్ సమావేశం బాబుల్ రెడ్డి నగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీలుగా ఉన్న ముఖ్య గ్రామాలను విభజించి ఒక్కొక్క గ్రామాన్ని రెండు డివిజన్ పరిధిలల్లో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వివరించారు.




మైలార్ దేవ్ పల్లి గ్రామాన్ని కాటేదాన్ డివిజన్ లో సగం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సగం ఉంచడం, అలాగే గగన్ పహాడ్ గ్రామాన్ని కూడా సగం రాజేంద్రనగర్ డివిజన్ లో, సగం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో కలపడం సరైన పద్ధతి కాదన్నారు. విభజన సరైన విధంగా చేయలేదని, చాలా వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి అనుకూలించే లాగ విభజించడం జరిగిందన్నారు. కావున ఇప్పటికైనా ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కాటేదాన్ డివిజన్ గా నామకరణం చేసిన ప్రాంతం అంత పెద్ద గ్రామం అయిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ గా పేరు మార్చాలని, అలాగే మైలర్ దేవ్ పల్లి డివిజన్ గా పేరు పెట్టిన ప్రాంతాన్ని పెద్ద గ్రామం అయిన లక్ష్మీగూడ అయిన లేదా గగన్ పహాడ్ అయిన మార్చాలని కోరారు. కావున ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పార్టీ వారికే సానుకూలంగా వ్యవహరించడం మానుకొని అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను కాటేదాన్ గా పేరు మార్చడంపై నోరు విప్పకుంటే మైలార్ దేవ్ పల్లి అనే పేరు కనుమరుగై మరుగున పడి పోయే ప్రమాదం ఉందన్నారు. మైలార్దేవ్ పల్లి డివిజన్ గా మారిస్తే అందులో మైలార్ దేవ్ పల్లి విలేజ్ తో పాటు మైలార్దేవపల్లి పోలీస్ స్టేషన్, జడ్పీఎస్ హై స్కూల్ మైలార్దేవ్పల్లితో పాటు మైలార్దేవపల్లి సబ్ స్టేషన్ మైలార్దేవ్పల్లి వాటర్ పంప్ హౌస్ కూడా ఇందులోనే వస్తుందన్నారు. ఇప్పటికైనా కాటేదాన్ డివిజన్ పేరు తొలగించి ఒక డివిజన్ పేరు మైలార్ దేవ్ పల్లి డివిజన్, మరో పేరు లక్ష్మీగూడగా పేరుమార్చి ప్రజలకు అందుబాటులో ఉండే నిర్ణయాలు తీసుకొని ప్రజలకు మేలుకలిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, రాజేష్ యాదవ్,లక్ష్మీ రాజ్,ఎడ్లకాడి సూర్యం,సరికొండ దుర్గేష్, సరితా మహేష్, ఎం.చిరంజీవి,గోల్కొండ వెంకటరమణ, మల్లేష్, రవీందర్ యాదవ్,లేవి రాజ్,ఎడ్లకాడి చంద్ర శేఖర్, కవ్వగూడెం గౌతమ్, బండమీద సాయికృష్ణ, సునీల్,గంజి రాజు, ఈశ్వర్, శ్రీకాంత్ రెడ్డి,బాల్ రాజ్,మహేష్ యాదవ్,వెంకటేష్ నేత,లక్ష్మణ్, సర్వర్ శశిధర్ లక్ష్మయ్య,అవినాష్,నీలేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆటలు ఆడేదెలా మొక్కలు

## నిరుపయోగంగా కీడప్రాంగణాలు
### విరిగిన పోలీసు పెరిగిన పిచ్చి మొక్కలు
### పట్టించుకోని పాలకులు అధికారులు

వైరా నేటి శుభోదయ: గ్రామీణ ప్రాంతంలోని యువకులు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రూ లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది అవి ప్రస్తుతం ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి. పిచ్చి చెట్లు పెరిగి బోర్డులు కూడా కూలిపోవడంతో పలు గ్రామాల ప్రజలు పెద్ద దెబ్బలు వేయడం వేస్ట్ సామాగ్రి వంటివి వేస్తున్నారు. ప్రస్తుతం వాటిని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు ప్రభుత్వం కొలువులు సాధించాలని కోరిక ఉన్న యువకులు రోడ్లపైనే వ్యాయామాలు చేయాల్సిన పరిస్థితి దాపరించింది

### పట్టించుకోని పాలకులు అధికారులు

అసలే అంతంత మాత్రమే ఉన్న క్రీడ ప్రాంగణాలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పట్టించుకోని వినియోగంలోకి తీసుకొస్తుందనుకుంటే అది కూడా చేతులెత్తేసింది దీంతో ఆ ప్రాంగణాల్లో పిచ్చి చెట్లు మొలిచి అడవులను తలపిస్తుంటే క్రీడల కోసం ఏర్పాటుచేసిన పోల్స్ విరిగి తుప్పు పట్టి పోతున్నాయి పలుచోట్ల క్రీడా ప్రాంగణం అనే బోర్డు కూడా అగపడని దుస్థితి ఏర్పడింది ఇకనైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని క్రీడా ప్రాంగణాలపై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామీణ యువకులు ప్రజలు కోరుతున్నారు.





### మండలంలో ఇలా

వైరా మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీ లు ఉండగా మరో మూడు శివారు గ్రామాలు ఉన్నాయి ఇందులో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో అష్టగుర్తి దాచాపురం గరికపాడు గొల్లపూడి ఖానాపురం కొండకుడిమ స్నానాల లక్ష్మీపురం రెబ్బవరం వల్లాపురం విప్పలమడక గ్రామాల్లో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయగా పంచాయతీ నిధులనుంచి గన్నవరం లింగన్నపాలెం కేజీ సిరిపురం తాటిపూడి గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు మిగిలిన ఎనిమిది గ్రామపంచాయతీలో అసలు క్రీడా ప్రాంగణాలను ప్రారంభించలేదు ప్రస్తుతం ఆ క్రీడా ప్రాంగణాలు దేనికి పనికి రాకుండా నిరుపయోగంగా మారాయి

### ప్రజాధనం దుర్వినియోగం

మండలంలోని 10 గ్రామపంచాయతీల్లో కూలీల ఖర్చుతో కలిసి సుమారు రూ 2.81 .386 లక్షల అంచనా వ్యయంతో క్రీడా ప్రాంగణాలు ప్రారంభించారు అలాగే పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన నాలుగు పంచాయతీల్లో సుమారు రూ.1.70.000 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేశారు. మొత్తం 14 గ్రామపంచాయతీల్లో 4.78.980.04 నిధులతో గ్రామీణ ప్రాంతాల యువకులు సౌకర్యార్థం వ్యాయామం చేసుకునేందుకు ప్రత్యేక పోల్స్ అలాగే వాలీబాల్ కోకో ఆడేందుకు ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేశారు ప్రస్తుతం అవి పనికిరాకుండా పోవడంతో గత ప్రభుత్వం లక్ష్యం నీరుగారడమే కాకుండా ప్రజాధనం దుర్వినియోగం అయినట్టుంది.

## మోసపోయి గోసపడకండి..బీఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించండి..
### గెలిపించండి..కష్టాలు తీరుస్తా
### బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి..
### అభివృద్ధికి ఓటు వేయండి..
### అభ్యర్థి ఔరాదే శర్నప్ప ఔరాదే రాములు



కంగ్టి,డిసెంబర్14 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కంగ్టి మండలం తుర్కవాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన తనను గెలిపించాలని అభ్యర్థి ఔరాదే శర్నప్ప,ఔరాదే రాములు (రమేష్ ముదిరాజ్)కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి తుర్కవాడ గ్రామంలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థి ఔరాదే శర్నప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీ కార్యకర్తలు,వార్డు సభ్యులు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు.బీసీని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు.గత 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశామని,ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.గతంలో పి.భోజిరెడ్డి సర్పంచ్ గా పనిచేశారు కానీ అభివృద్ధి జరగలేదన్నారు.ఇప్పుడు అయన కొడుకు పోటీలో ఉన్నారని,ఏం లాభం ఉండదన్నారు.అందుకే బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.తనకు గ్రామస్తులు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని, నిస్వార్థంగా,నిష్పక్షపాతంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



## బీరెల్లి గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు



నేటి శుభోదయ వికారాబాద్ 14 డిసెంబర్ : కోటపల్లి మండలం – వికారాబాద్ జిల్లా: మీ ఆశీర్వాదం, మద్దతుతో నేను ఈసారి బీరెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా విజయం సాధించాను. ఈ విజయానికి మూలం మీరు ం నా గ్రామ ప్రజలు, నన్ను నమ్మిన మిత్రులు, నాకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ గెలుపు నా వ్యక్తిగత విజయం కాదు, మన గ్రామ అభివృద్ధికి మీరు చూపిన విశ్వాసానికి గౌరవం. మీ ఆశయాలు నెరవేరేలా, గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నేను నిత్యం కృషి చేస్తాను. మోముల సుధాకర్ సర్పంచ్, బీరెల్లి గ్రామ పంచాయతీ కోటపల్లి మండలం, వికారాబాద్ జిల్లా

## నేటి తీర్పు - రేపటి మార్పు

ఎన్నికలు అంటేనే..
కుట్రలు,కుతంత్రాలు
ఎత్తులకు పై ఎత్తులు
పైసలు పంచుడు
మద్యం పోసుడు
ఆశ చూపుడు
ఎన్నికలు అంటేనే
ప్రలోభాలు పెడతరు
చేతులు పట్టుకుంటరు
కాళ్లు మొక్కుతరు
కడుపులో తలపెట్టి బతిమలాడుతరు
ఓటుకు రేటు కట్టి మాటలతో
మభ్యపెడతరు
చుట్టరికాలు కలుపుతూ
బంధుత్వాన్ని అడ్డుపెడతరు
ఎన్నికలు అంటేనే..
ధన బలం, కుల బలం, జనబలాన్ని
కూడగడతరు
కులాల కుంపట్లుపెట్టి చలిమంటలు
కాగుతరు
హామీలు అంటూ ఉచిత వాగ్దానాలు ఇస్తరు
ఓట్లను దండుకొని ఊరును పిండుకు
తింటరు
అధిగమించి అడుగేయకపోతే అంధకారమే
అభివృద్ధి ఎప్పటికీ ఆమడ దూరమే
తేరుకోకపోతే మనం తెర్లవుతం
మోసపోతే ఐదేండ్లు గోసపడతం
యువత ఆలోచించాలి
విద్యార్థులు మేల్కోవాలి
మహిళలు ముందడుగు వేయాలి
రైతులు చీడపురుగుల్ని ఓటుతో
ఏరివేయాలి
వృద్ధులు భావితరాలకు బాటలు
చూపించాలి
ఊరు ఇచ్చిన చైతన్యం ఉంది
పోరాడే ధైర్యం ఉంది
మంచి చేయాలనే ఆలోచన ఉంది
గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యం
ఉంది
పోరాడుదాం
పోరాటంలో నిలబడుదాం
గెలుపును సాదిద్దాం..
గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం
మన సంకల్పం గొప్పది..
మన ఆశయం భావితరాలకు ఆదర్శమైనది
ఊరు అభివృద్ధి కోసం ఓటు వేయండి
ఓటు మనదే , గెలుపు మనదే
ఊరి ప్రగతికి వేసే బాట మనదే
మనం ఇచ్చే నేటి తీర్పు
రేపటి మార్పుకు నాంది కావాలి

రచన : అభి ఉప్పుల
కవి – రచయిత



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620